# ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలి

మొదటి పేజి తరువాయి

ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళలు సంతోషంగా ఉన్నారని, కోటి చీరలను ఆడబిడ్డలకు సారెగా అందిస్తున్నామని ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధ్యక్షులదే అని తెలిపారు. డిసెంబర్ లోగా గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరల పంపిణీ పూర్తయ్యేలా చూడాలని మార్చిలో పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 35 లక్షల చీరలను పంపిణీ చేయాలన్నారు. 2034 నాటికి రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చి దిద్దాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ నెల 7న ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ ముందు సభ పెట్టి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని వర్సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈనెల 8, 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించుకుంటున్నామని ఆకార్యక్రమంలోనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణలో నూతనంగా నాలుగు విమానాశ్రయాలు, ఒక డ్రై పోర్టు ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. కేంద్రంతో కొట్లాడి హైదరాబాద్ బెంగుళూరు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు అనేది గొప్ప బాధ్యత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు. రాజకీయాల్లో కాళ్లలో కట్టెలు పెట్టడం సహజమని దానిని పెద్ద సమస్యగా భావించొద్దనిల అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే నేషనల్ హెరాల్డ్ కేసుల పేరుతో కేంద్రం హడావుడి చేస్తుందన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తూ కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

మొదటి పేజి తరువాయి

రాహుల్ గాంధీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం సిద్ధరామయ్య.. "తాను, శివకుమార్ అన్నదమ్ముల్లాంటి వాళ్లం. పార్టీ కోసం ఎప్పుడూ కలిసే పనిచేస్తాం. శివకుమార్ ఎప్పుడు సీఎం అవుతారని కొందరు అడుగుతున్నారు. అధిష్ఠానం ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడే అవుతారు" అని బదులిచ్చారు. ఈ నెల 8 నుంచి జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. బీజేపీ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతోందని, ఆ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటామని వివరించారు.

సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా నాటు కోడి వంటకాలు

ఈ అల్పాహార విందు భేటీలో ఆహారం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా ఇడ్లీ, ఆయన ఇష్టపడే 'నాటు కోడి పులుసు' సిద్ధం చేశారు. తాను మాంసాహారినని, శివకుమార్ శాకాహారి అని సిద్ధరామయ్య సరదాగా వ్యాఖ్యానించారు. "అసలైన నాటు కోడి ఇక్కడ దొరకదని, ఊరి నుంచి మంచి కోడిని తెప్పించమని శివకుమార్‌ను అడిగాను" అని ఆయన చెప్పడం నవ్వులు పూయించింది. శాకాహారి అయిన శివకుమార్ ఇడ్లీ, సాంబార్‌తో సరిపెట్టుకున్నారు. ఈ సమావేశంలో శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్, ఎమ్మెల్యే హెచ్.డి. రంగనాథ్ కూడా పాల్గొన్నారు. సిద్ధరామయ్యకు డీకే సోదరులు ఘనస్వాగతం పలికారు. సురేశ్, రంగనాథ్ ముఖ్యమంత్రి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ భేటీ ద్వారా తాము ఐక్యంగా ఉన్నామనే బలమైన సందేశాన్ని పార్టీ శ్రేణులకు పంపినట్లయింది.

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి

# లేఖ రాస్తున్నాం

మొదటి పేజి తరువాయి

సాధారణంగా ప్రైవేటు సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని, కానీ ఎప్పుడో మూతబడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకోవాలని సోనియా గాంధీ భావించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలనే ఉద్దేశంతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించే ప్రక్రియను చేపట్టారని పేర్కొన్నారు. పత్రికను నడిపేందుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కొంతమంది కాంగ్రెస్ నాయకులను తీసుకున్నారని అన్నారు. షేర్ క్యాపిటల్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు బదిలీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చారని, ఇందులో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి సంబంధించినది లేదని ఆయన అన్నారు. అదే సమయంలో ఎవరు కూడా జేబులో ఒక్క రూపాయి వేసుకోలేదని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులన్నీ నెహ్రూవేనని ఆయన వ్యాఖ్యానించారు.

# పాపం ఆ కుక్క ఏం చేసింది?..

మొదటి పేజి తరువాయి

"ఈ రోజుల్లో దేశంలో ఇలాంటి అంశాలే ప్రధాన చర్చనీయాంశాలుగా మారుతున్నాయి" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పార్లమెంటులోకి పెంపుడు జంతువులకు అనుమతి లేదని అధికారులు చెప్పగా, "వాటికి అనుమతి ఉంది" అని ఆయన బదులిచ్చారు. సోమవారం నాడు శీతాకాల సమావేశాల సందర్భంగా రేణుకా చౌదరి తాను కాపాడిన ఓ వీధికుక్కను కారులో పార్లమెంటుకు తీసుకొచ్చారు. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘించారని కొందరు ప్రశ్నించగా, ఆమె ఘాటుగా బదులిచ్చారు. "ఈ ప్రభుత్వానికి జంతువులంటే ఇష్టం లేదు. లోపల కూర్చున్న వాళ్లే కరుస్తారు కానీ, కుక్కలు కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. రేణుక చర్యను, ఆమెకు రాహుల్ మద్దతు ఇవ్వడాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య దేవాలయాన్ని అపహాస్యం చేయడమేనని బీజేపీ నేతలు విమర్శించారు. ఎంపీలను కుక్కలతో

## మోదీ.. పాత కేసులతో వేధించే ప్రయత్నం

ఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త ఎఫ్ ఐఆర్ నమోదు చేయడంపై ఖర్గే పలు విమర్శలు చేశారు. ఇది బీజేపీ, మోదీ రాజకీయ ప్రతీకారం అని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం, ఈడీ కలిసి కొత్త ఆరోపణలు లేక ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని పాత కేసులను తిరిగి తెరపైకి తీసుకువస్తున్నాయని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయమై మల్లికార్జున ఖర్గే ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ..'12 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా గాంధీ కుటుంబంపై కొత్త ఎఫ్ ఐఆర్ నమోదైంది. ఎందుకంటే మోదీ ప్రభుత్వం, ఈడీ వద్ద కొత్త ఆరోపణలు లేవు. వాస్తవాలు తక్కువగా ఉన్నప్పుడు నాటకీయ అంశాలు రంగంలోకి దిగాయి. రాజకీయ ప్రతీకార చర్య, పాత ఆరోపణలు తీసుకురావడం అన్నీ ప్రత్యర్థులను వేధించే ప్రయత్నం. ఇది రాజకీయ ప్రతీకార చర్య. దీనిని న్యాయవ్యవస్థ కచ్చితంగా గుర్తిస్తుందని మేం విశ్వసిస్తున్నాం' అని పోస్టులో పేర్కొన్నారు. దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1938లో వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్ స్థాపించారు. ఈ పత్రికలో అవకతవకలు జరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్? సంస్థకు చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది. వాటిలో రాహుల్‌కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. ఇదిలా ఉండగా.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునే విషయంపై ఢిల్లీ కోర్టు తన నిర్ణయాన్ని డిసెంబర్? 16కు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్ కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని నిందితులు తమ హస్తగతం చేసుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది.

## సర్పంచ్‌లు మంచోళ్లు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి

కొత్తగూడెం: ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. "తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది ఇక్కడే. రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయి. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండి" అని సీఎం విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు

# వేగంగా అమలు చేయాలి

మొదటి పేజి తరువాయి

ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు.

### కేంద్ర వ్యవసాయ మంత్రి

# శివరాజ్ సింగ్‌తో లోకేశ్, అనిత భేటీ

అమరావతి: మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన రంగాలకు అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వారు సమావేశమై, రాష్ట్రంలో తుపాను సృష్టించిన నష్టంపై వివరాలు అందజేశారు. గత నెల 28, 29 తేదీల్లో సంభవించిన మొంథా తుపాను వల్ల రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 443 మండలాల పరిధిలోని 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయని మంత్రులు వివరించారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టపోయారని తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు. మంత్రులు అందించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.61 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ వంటి వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. దీనివల్ల 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. వ్యవసాయంతో పాటు, 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, మిరప వంటి ఉద్యాన పంటలు కూడా ధ్వంసమయ్యాయని కేంద్ర మంత్రికి తెలిపారు. పంట నష్టంతో పాటు చెరువులు, కాలువలు, నర్సరీలు, షేడ్‌నెట్‌లు వంటి మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. తుపాను సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. SDRF, NDRF బృందాలను మోహరించి ప్రాణ నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర మంత్రికి వివరించారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి

అమరావతి: తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణలో భాగంగా రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

### అమెరికా, కెనడా పర్యటనకు

# వెళుతున్న మంత్రి నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 11, 12 తేదీల్లో ఆయన అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఇద్దరు ఉన్నతాధికారులు కార్తికేయ మిశ్రా, అభిషిక్త్ కిశోర్ కూడా పాల్గొననున్నారు. వీరిద్దరి పర్యటనకు అనుమతిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మంత్రిగా నారా లోకేశ్ చేపట్టిన విదేశీ పర్యటనలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విజయవంతం అయ్యాయి. అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో జరిపిన పర్యటనల ద్వారా మంచి స్పందన లభించింది. ఇటీవల విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్యంతో నిర్వహించిన సదస్సు విజయవంతం కావడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా

## సోనియా, రాహుల్‌పై కేసులు పెడితే భయపడేది లేదు

హైదరాబాద్: సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందని తెలిపారు. గాంధీభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ప్రైవేటు సంస్థల్లో పనిచేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవు. ఎప్పుడో మూతబడిన 'నేషనల్ హెరాల్డ్' సిబ్బందిని మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకున్నారు. కాంగ్రెస్‌కు ఒక పత్రిక ఉండాలని నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించే ప్రక్రియ చేపట్టారు. పత్రికను తిరిగి నడిపించాలంటే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కొంతమంది కాంగ్రెస్ నాయకులను తీసుకున్నారు. షేర్ క్యాపిటల్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు బదిలీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చారు. ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి సంబంధించినది కాదు. ఎవరూ జేబులో ఒక్క రూపాయి కూడా వేసుకోలేదు. ఆస్తులన్నీ నెహ్రూవే. వారసత్వంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పత్రికను నడపాలని ప్రయత్నించారు. మనీలాండరింగ్ కేసులు పెట్టి మానసికంగా సోనియా, రాహుల్‌ను వేధిస్తారా? వారు మానసిక ధైర్యం కోల్పోకుండా కేసులను ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ ప్రచారాన్ని అడ్డుకోవాలనే మళ్లీ కేసులు పెట్టారు. ఈ అక్రమ కేసులను ఖండిస్తూ ప్రధానికి లేఖ రాస్తున్నాం. సోనియా, రాహుల్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా నిలబడతాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## హిల్ట్ భూముల వ్యవహారం.. భారత రాష్ట్ర సమితి పోరుబాట

హైదరాబాద్: హిల్ట్ భూముల వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి పోరుబాటకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీతో కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించనుంది. పారిశ్రామిక వాడల్లో పర్యటించేందుకు 8 నిజనిర్ధారణ బృందాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నేతలకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. విలువైన భూములను తక్కువ ధరకు కట్టబెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. మార్కెట్ విలువ కంటే అతి తక్కువ ధరకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. హిల్ట్ పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టేందుకు కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. బుధ, గురువారాల్లో పారిశ్రామికవాడల్లో పార్టీ బృందాలు పర్యటిస్తాయన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే.

## ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు.. అమిత్ షాకు వివరించిన మంత్రి లోకేశ్

ఢిల్లీ: ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు. పార్లమెంట్ హాల్‌లోని అమిత్ షా ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో లోకేశ్, అనితతోపాటు తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మొంథా తుపాను వల్ల ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొత్తం 3,109 గ్రామాలు తుపాను వల్ల ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా ఏపీ ప్రభుత్వం తరఫున రూ.3 వేలు అందించామని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1302 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వివరించారు. మొత్తం రూ.6,352 కోట్ల నష్టంలో ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.902 కోట్లు అవసరమన్నారు. తుపాను నష్టంపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని అమిత్ షాకు లోకేశ్ తెలిపారు. అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు. మొంథా తుపాను నష్టంపై నివేదిక అందజేశారు. పరిహారం త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రెండు రాష్ట్రాల మధ్య సౌహార్ద వాతావరణాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ ప్రజల దిష్టి తగలడమే కారణమంటూ పవన్ కల్యాణ్ చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలపై పొన్నం తీవ్రంగా స్పందించారు. "మీ సముద్రం నుంచి వచ్చే తుపాను మా రాష్ట్రాన్ని ముంచేస్తున్నా మేమెవరినీ తప్పుబట్టలేదు. అది ప్రకృతి అని భావించాం. కానీ డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడతారా? కోనసీమపై మేమెందుకు దిష్టి పెడతాం?" అని ఆయన నిలదీశారు.

## జగన్ ఐదేళ్ల పాలనలో విమానయాన ఖర్చులు... రూ.222 కోట్లు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విమాన ప్రయాణాల కోసం పెట్టిన ఖర్చు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏసీఎల్) ద్వారా ఏకంగా రూ.222.85 కోట్లు వెచ్చించినట్లు తాజాగా వెల్లడైన రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలోనూ ఈ వ్యయం తగ్గకపోవడం గమనార్హం.

### జగన్ విమాన ప్రయాణ ఖర్చులపై

# మంత్రి నారా లోకేశ్ స్పందన

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ తన విమాన ప్రయాణాల కోసం ఏకంగా రూ.222 కోట్లు ఖర్చు చేశారంటూ ఓ జాతీయ మీడియా సంస్థలో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఉద్యోగాలు, కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, అప్పటి సీఎం జగన్ మాత్రం ప్రజాధనాన్ని దుబారా చేశారని ఆరోపించారు. రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకోవడంతో పాటు, రూ.222 కోట్లతో విమానాల్లో తిరిగారని విమర్శించారు. "ఇన్నాళ్లకు అసలు నిజాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఓ దార్శనికత (విజన్) అవసరమైతే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని విహారయాత్ర (వెకేషన్)లా భావించారు" అంటూ లోకేశ్ తనదైన శైలిలో ఎద్దేవా చేశారు.

## పుతిన్ భారత పర్యటన.. రష్యా నుంచే ఆహారం, నీళ్లు.. చివరికి టాయిలెట్ కూడా!

ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు.. ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది. విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందుకోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు. పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్-96-300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్' అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి.

## బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 43 లక్షల మంది ఔట్!

బెంగాల్ : పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా భారీ సంఖ్యలో పేర్లను తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిద్ధమైంది. బూత్-స్థాయి అధికారులు (బీఎల్ఓ) సేకరించిన ఫారాల డిజిటైజేషన్ సరళిని బట్టి, సుమారు 43.30 లక్షల పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి మినహాయించనున్నట్లు ఈసీఐ అంచనా వేసింది. ఈ ముసాయిదా జాబితాను ఈ నెల 16న ప్రచురించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయ వర్గాల ప్రకారం సోమవారం సాయంత్రం వరకు జరిగిన డిజిటైజేషన్ ఆధారంగా ఈ అంచనా వేశారు. ప్రక్రియ పూర్తయ్యే నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 27 నాటికి బెంగాల్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7,66,37,529గా ఉంది. తొలగించనున్న 43.30 లక్షల పేర్లలో అత్యధికంగా 21.45 లక్షల మంది మరణించిన ఓటర్లు ఉన్నారు. సుమారు 15.10 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు కాగా, 5.5 లక్షల మంది ఆచూకీ లభించని వారుగా గుర్తించారు. బోగస్ లేదా నకిలీ ఓటర్ల సంఖ్య లక్ష కంటే తక్కువగా ఉన్నట్లు తేలింది.

# కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ: ఢిల్లీలోని ప్రధాని కొత్త భవన సముదాయం పేరును సేవాతీర్థ్ గా మార్చుతూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. వాటితో పాటు అన్ని రాష్ట్రాల్లోని రాజ్ భవన్ పేర్లను లోక్ భవన్ గా మార్చుతూ నిర్ణయం తీసుకుంది. కాగా ఇదివరకే పలు రాష్ట్రాల్లోని రాజ్ భవన్ ల పేరును కేంద్రం లోక్ భవన్ లుగా మార్చింది. ఈ నేపథ్యంలో మిగతా వాటి పేర్లను మార్చుతూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనితో పాటు రేస్ కోర్స్ రోడ్డు పేరును లోక్ కళ్యాణ్ మార్గ్ గా మార్చింది. రాజ్ భవన్ పేరు మార్చినట్లు నోటిఫికేషన్ రావడంతో హైదరాబాద్ లోని రాజ్ భవన్ పేరును లోక్ భవన్ గా మార్చుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ రికార్డులన్నింటిలోనూ లోక్ భవన్ పేరును ప్రచురించబోతున్నట్లు పేర్కొన్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా కొత్త పార్లమెంట్ భవనాల నిర్మాణం చేపట్టారు.

### తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు..

# రాజ్ భవన్ పేరు మార్పు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. వలసవాద వాసనలను తుడిచిపెట్టే ఉద్దేశంలో భాగంగా, రాజ్‌భవన్, రాజ్‌నివాస్‌ల పేర్లను లోక్‌భవన్, లోక్‌నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు సూచిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లేఖ రాసింది. అందుకు అనుగుణంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్, అసోం, కేరళ, త్రిపుర, ఒడిశా తదితర రాష్ట్రాలు ఉత్తర్వులు జారీ చేశాయి.

## డిప్యూటీ సీఎం పదవికి పవన్ అనర్హుడు: నారాయణ ఫైర్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై సీపీఐ నాయకుడు నారాయణ నిప్పులు చెరిగారు. డిప్యూటీ సీఎం పదవికి పవన్ కల్యాణ్ అనర్హుడు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తక్షణమే మంత్రివర్గం నుంచి పవన్‌ను బర్తరఫ్ చేయాలని నారాయణ డిమాండ్ చేశారు.ఇటీవలి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై సీపీఐ నాయకుడు నారాయణ తాజాగా స్పందించారు. ఈ సందర్భంగా నారాయణ..'ఇటీవల కోనసీమ జిల్లా పర్యటనలో పవన్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా ఉన్నాయి. ప్రజల ఐక్యతకు భంగం కలిగించేలా పవన్ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, ప్రజల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుమార్తెను ఏపీలోని భీమవరానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించడమే ఇందుకు నిదర్శనం. ఇలాంటి సమయంలో పవన్ వ్యాఖ్యలు ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయి అని ఆరోపించారు.ఇదే సమయంలో పవన్ కల్యాణ్ రాజకీయ వైఖరిపైనా నారాయణ విమర్శలు చేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో పవన్ కల్యాణ్.. చేగువేరా తనకు ఆదర్శమని చెప్పారు. ఇప్పుడు సావర్కర్‌ను భుజానకెత్తుకుని 'సనాతన ధర్మం' అంటూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు నిజంగా సనాతన ధర్మంపై ఆసక్తి ఉంటే, రాజకీయాలు వదిలిపెట్టి ఆ మార్గంలో వెళ్లవచ్చని సూచించారు. 'దిష్టి తగిలింది' వంటి మాటలు మాట్లాడే సనాతనవాదులకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. పవన్ కల్యాణ్ రాజకీయాలకు తగిన వ్యక్తి కాదు. ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలి అంటూ ఘాటు విమర్శలు గుప్పించారు.

## పవన్.. క్షమాపణ చెప్పాల్సిందే: అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మరో సారి సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రజలు ఏం చేయలేరని అనుకుంటున్నావా? అంటూ ప్రశ్నలు సంధించారు. తెలంగాణ పౌరుషం ఉన్న ప్రతీ ఒక్కరూ పవన్ మాటలను ఖండించాల్సిందే అని కామెంట్స్ చేశారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తాజాగా మాట్లాడుతూ..'తెలంగాణ విషయంలో పవన్ కళ్యాణ్ తాను చేసిన వ్యాఖ్యలకు ఇప్పటివరకు ఎందుకు క్షమాపణ చెప్పడం లేదు. పవన్ క్షమాపణ చెప్పేంత వరకు జడ్చర్ల నియోజకవర్గంలో ఆయన సినిమా మాత్రం ఆడనిచ్చేది లేదు. తెలంగాణ పౌరుషం ఉన్న ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ మాటలను ఖండించాల్సిందే. తెలంగాణ ప్రజలను నర దిష్టి అంటూ రాక్షసులతో పోల్చడం కరెక్ట్ కాదు. నేను పవన్ ఫ్యాన్ అయినా తెలంగాణను చులకనగా చూస్తాను అంటే సహించేది లేదు.మొన్న జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు రేట్లు పెంచాలంటే 20 శాతం కార్మికులకు ఇవ్వాలని నిబంధనపై జీవో ఇవ్వాలి. మిగతా ఎమ్మెల్యేలు కూడా రిక్వెస్ట్ చేస్తున్న తెలంగాణ ప్రాంతం విషయంలో ఒకతాటిపై ఉందాం. ఇప్పటికే స్పందించిన నేతలందరికీ కూడా నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు' అని కామెంట్స్ చేశారు.

అఖండ భూమి

గురువారం 04-12-2025

## అన్నదాన వితరణకు విరాళం అందజేసిన మురళిరాజు





**ప్రత్తిపాడు డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న మురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జువ్వల వారి రామాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శనం చేసుకుని అన్నదానానికి 15000 రూపాయలు విరాళం అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి జువ్వల దొరబాబు మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ బొల్లు నాగేశ్వరరావు ముచ్చర్ల దాసు పోకనాటి వెంకటేశ్వరరావు దొడ్డిపట్ల కృష్ణ జువ్వల శివ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో భవితా కేంద్రం ఐ ఆర్ పి ఎస్ .చెన్నకేశవులు నిర్వహించినారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసినారు ఈ సమావేశంలో ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు గల హక్కులు ప్రభుత్వ సదుపాయాలను గురించి వివరించినారు. అలాగే ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి జే వి ప్రసాద్ మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు మల్లు నాయక్ దివ్యాంగ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీలు సౌకర్యాల గురించి వివరించినారు. భవిత సెంటర్ నందు ప్రభుత్వం కల్పిస్తున్న ఫిజియోథెరపీ స్పీచ్ థెరపీ వంటి సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యార్థుల ఉన్నతి కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకరించవలసిందిగా కోరినారు. అలాగే విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించినారు. అనంతరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు స్వీట్ తో కూడిన భోజనాలు ఏర్పాటు చేయడమైనది.సమావేశానికి ఐఇఆర్పి ఎస్ .చెన్నకేశవులున్ ఏం ఈ ఒ లు నియోజకవర్గ వికలాంగ అధ్యక్షులు పి.పాలంకయ్య.కార్యదర్శి కోటేశ్వర రావు ని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాణి,%జీ%. వెంకటేశ్వరులు ఉపాధ్యాయులు యోగయ్య నాయక్,రఫీ, పిడి లు మల్లీశ్వరి, తిరుపాలు పాల్గొన్నారు.

## దేవీపట్నంలో రైతులతో విస్తృత చర్చలు వ్యవసాయ భవిష్యత్తుకు కొత్త దిశ





**రంపచోడవరం నియోజకవర్గం, డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండల వ్యవసాయ అధికారి కె వెంకటేశ్వర్లు తెలియజేసిన మేరకుఈ రోజు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో 'రైతన్న మీకోసం' కార్యక్రమంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. గత నెల 24 నుండి 29 వరకు ప్రతి గ్రామంలో ఇంటింటికీ జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో సేకరించిన వివరాలను ఈ వర్క్‌షాప్‌లో సమగ్రంగా సమీక్షించారు. రైతులతో పాటు గ్రామ పెద్దలు, ఆదర్శ రైతులు, ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తున్న కృషివీరులు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించిన పంచసూత్రాలుయినీటి భద్రత, డిమాండ్ ఉన్న పంటల ఉత్పత్తి, వ్యవసాయ సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, రైతులకు ప్రభుత్వ సహాయంతో పాటు పాడిపశువుల అభివృద్ధి, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం, రుణ సదుపాయాలు వంటి అంశాలపై విశదంగా చర్చించారు. రాబోయే మూడు సీజన్లలో మండలంలో పండించే పంటలపై గ్రామ, కేంద్ర స్థాయిలో ప్రణాళికలు రూపొందించి, ఆయా నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రతి రైతు సేవా కేంద్రం నుండి వచ్చిన వివరాలను మండలం ఒకే నివేదికగా తయారుచేసి నియోజకవర్గ స్థాయికి పంపుతుంది. ఆపై జిల్లా స్థాయిలో సమీక్ష అనంతరం చివరగా ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించబడుతుంది. ఈ కార్యక్రమంలో శరభవరం గ్రామ సర్పంచ్ కొమరం లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ కేతమళ్ళి వెంకన్న బాబు, గోళ్ళ చంటి బాబు (టిడిపి మండల ప్రెసిడెంట్), మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, కీర్తి గంగాధర్ (టిడిపి ప్రధాన కార్యదర్శి), జొన్నల శ్రీనివాస్ (టిడిపి యూత్), తుర్రం పెంటన్న దొర (మాజీ సర్పంచ్, ప్రోగ్రెస్ రైతు), మడకం శ్రీనివాస్ (సొసైటీ డైరెక్టర్), అయినాల వెంకటేశ్వరరావు (బిజెపి ప్రధాన కార్యదర్శి), ముండ్రు మధుసూదన్ రావు (టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ మండల ప్రెసిడెంట్), కొమరం జగ్గారావు (జనసేన కార్యకర్త), వ్యవసాయ సహాయకులు హేమలత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం.



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ లకు అర్హత గల అభ్యర్డులు దరఖాస్తులకు పెట్టుకోవాలని మండల విద్యాశాఖధికారులు పి. ఆంజనేయులు, మల్లు నాయక్ తెలిపారు. మండలంలో డి యన్ టి చిన్నకొలుకుల , యంపిపియస్ గడ్డమీద పల్లి , యంపిపియస్ పందివానిపల్లి , యంపిపియస్ చెర్లోతండా , యంపిపియస్ కెకె తండా , యంపిపియస్ సర్వాయపాలెం పాఠశాలలో ఒక్క యస్జీటీ చొప్పున , మరియు జడ్ పి హెచ్ యస్ గంజివారి పల్లి లో హిందీ , పి యస్ పోస్టులను మంజూరు చేయడం జరిగిందన్నారు. మెరిట్ ప్రాతిపతిక%శీ%గా,తాత్కాలిక పద్దతిలో నియమించడం జరుగుతుంది.స్కూల్ అసిస్టెంట్ కు డిగ్రీ బిఈడి తో పాటు టి ఈ టి అర్హత కలిగి ఉండాలి. సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఇంటర్ డి ఈ డి తో పాటు టీఇటి అర్హత కలిగి ఉండాలి. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు గౌరవ వేతనం క్రింద రూ. 10000/- స్కూల్ అసిస్టెన్స్ లకు రూ 12500/-ఇవ్వబడును.కావున అర్హత గల అభ్యర్డులు అన్ని సర్టిఫికెట్స్ లతో పాటు తమ అప్లికేషన్స్ తేదీ 05.12.25.న సాయంత్రం 5.గంటలలోపు మండల విద్యాశాఖధికారి, యర్రగొండపాలెం వారి కార్యాలయం నందు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

## కొయ్యూరు డిప్యూటి ఎంపీడీవో గా శ్రీనివాసరావు నియామకం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల డిప్యూటీ ఎంపీడీవో గా నూతనంగా టి. శ్రీనివాసరావు నియమితులైయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన ఇక్కడ ఎంపీడీవో కార్యాలయంలో జయాన్ అయ్యారు. నర్సీపట్నం పంచాయితీ రాజ్ శాఖ లో ఇంజినీరింగ్ డిపార్మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్రీనివాసరావు కు ప్రమోషన్ కల్పిస్తూ కొయ్యూరు డిప్యూటీ ఎంపీడీవో గా ఆదేశించారు. దీంతో ఆయన తన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రస్తుత ఎంపీడీవో జీవిడి ప్రసాద్, ఎంపీపీ రమేష్ బాబు ఆదేశాలను అనుసరిస్తూ వారి ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్నీ పంచాయితీల్లో ప్రజలు పనులపై పారదర్శకత తో పనులను సకాలంలో పూర్తి చేయుటకు కృషి చేస్తానన్నారు. అన్నీ ప్రభుత్వ శాఖల విభాగాల అధికార్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. విధులకు హాజరైన తొలి రోజు మండల కేంద్రంలో ఉన్న సచివాలయాన్ని సందర్శించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఇక్కడ సిబ్బందికి ఆదేశించారు.

# రైతుల మేలుకోరే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు..... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

'రైతన్నా మీ కోసం' రైతన్నల నుంచి విశేష స్పందన.

కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలోనే ఎక్కువ మేలు

నాణ్యమైన విత్తనాలు, ఎరువులిచ్చాం







**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** రైతులు బాగుకోరే ప్రభుత్వం తమదని, లాభసాటి వ్యవసాయం కోసం నిర్వహించిన రైతన్నా మీకోసం వారోత్సవాల కార్యక్రమంవిజయవంతమైందనిజగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. అన్నదాత మేలు కోరే వ్యక్తి సీఎం చంద్రబాబు అని, రైతుల పేరుతో పార్టీ పెట్టుకుని వారిని అన్నివిధాలా వేధించిన ఘనుడు జగన్ అని జ్యోతుల నెహ్రూ మండిపడ్డారు. మండలంలోని సీతానగరం గ్రామంలో రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం జగ్గంపేట వ్యవసాయ శాఖ ఏడి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వర్క్ షాపులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా హనుమాన్ వ్రతం సందర్భంగా హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వారి బాగుకోరుకునే ప్రభుత్వం తమదన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి మార్చులన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి ఏయే పంటలు వేయాలి... ఏ పంట వేస్తే అధిక దిగుబడులతో పాటు ధరలు లభిస్తాయి... ఏ ఎరువులు వాడాలి...? అనే అంశాలపై వివరించారన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమ నిర్వహణపై అన్నదాతల్లోనూ సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. అధికారులు సూచనల మేరకు పంట మార్పిడి చేస్తామని రైతులు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, పారిశ్రామికాభివృద్ధితో పాటు వ్యవసాయానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నామన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తూ పెట్టుబడులు తగ్గేలా చర్యలుతీసుకుంటున్నారన్నారు.

### ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం, రాబడి

అధికారులు సూచించిన పంటలు వేయడం ద్వారా లాభాలు ఆర్జించొచ్చునని ఎమ్మెల్యే నెహ్రూ సూచించారు. ప్రస్తుతం చిరు ధాన్యల ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా తీసుకుంటున్నారని, రైతులు ఆ పంటలు సాగు చేయాలని సూచించారు. బోరు సదుపాయం ఉన్న రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఎమ్మెల్యే నెహ్రూ సూచించారు. అధికారుల సూచనల మేరకు ఎరువుల వినియోగించాలని రైతులకు సూచించారు. సేంద్రీయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో రాబడి రావడంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, కొత్త కొండబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వైభోగల కొండబాబు యాదవ్, ముత్యాల సత్యనారాయణ, తాతిన నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, నిమ్మగడ్డ సత్యనారాయణ, పిండి రెడ్డమ్మ, వ్యవసాయ శాఖ అధికారులు ఎస్ నరసింహ, శ్రీవల్లి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆదివాసీల ఉగ్ర పోరాటం!




బాధితులకు న్యాయం కోరుతూ ఈనెల 8న పాడేరు

కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన



**రంపచోడవరం,డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, మైనింగ్ కారణంగా తీవ్రంగా నష్టపోతున్న ఆదివాసి రైతులు, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన పాడేరు కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన నిర్వహించనున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ప్రకటించారు. బుధవారం రంపచోడవరం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన విస్తృత సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కొందరు అక్రమంగా నల్లరాయి క్వారీలను నిర్వహిస్తూ ఆదివాసుల జీవనాధారాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ వల్ల భూములు, పంటలు, నీటి వనరులు తీవ్రంగా దెబ్బతింటున్నప్పటికీ అధికార యంత్రాంగం నిమిషం కూడా స్పందించడం లేదని మండిపడ్డారు.

### మైనింగ్ మాఫియాతో కుమ్మక్కైన అధికారులు

### ఆదివాసులపై అక్రమ కేసులు

అక్రమ మైనింగ్‌ను అడ్డుకునేందుకు పోరాడుతున్న ఆదివాసి రైతులపై, వారికి అండగా నిలుస్తున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మైనింగ్ మాఫియాతో చేతులు కలిపిన రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు బాధితుల ఫిర్యాదులను పక్కన పెట్టి, ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు పంపిస్తున్నారని తీవ్రంగా ఖండించారు. నరసాపురం నల్లరాయి క్వారీపై 8 నెలలుగా పోరాటం %-% అయినా పట్టించుకోని అధికారులు రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో నల్లరాయి క్వారీ వల్ల తీవ్రమైన నష్టం జరుగుతున్నా బాధితులు ఎనిమిది నెలలుగా పోరాటం చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఐటిడిఏలో ఫిర్యాదు చేసిన ఒక కుటుంబాన్ని సామాజికంగా వెలివేసిన ఘటనపై కూడా పోలీసులు నిజాలు దాచుతూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని నేతలు ఆరోపించారు.

### అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అక్రమ కేసులు ఎత్తివేయాలి

మైనింగ్ మాఫియాకు అనుకూలంగా పని చేస్తూ ఆదివాసులపైనా, ఆదివాసి నాయకులపైనా దాడులు చేయిస్తున్న అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి ఐదో షెడ్యూల్ భూభాగం అంటే ఆదివాసులకు రక్షణ భూభాగమని, కానీ ప్రస్తుతం ఆ రక్షణ పూర్తిగా గల్లంతైందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అక్రమ కట్టడాలు, అక్రమ గనుల తవ్వకాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు కూడా వెల్లడించారు. ఈ నెల 8న పాడేరు కలెక్టరేట్ వద్ద భారీ నిరసన అక్రమ మైనింగ్‌కి వ్యతిరేకంగా, ఆదివాసి బాధితులకు న్యాయం కోరుతూ ఈ నెల 8వ తేదీన పాడేరు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేయనున్నట్లు ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా ఆదివాసీలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పొడియం అరుణకుమారి, బల్లెం గంగాభవాని, చిలకమ్మ, కారు అరుణకుమారి, దేవి శ్రీదేవి, నాగలక్ష్మి, కూర చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సర్దార్ జి ధ్యేయం

ముంబై నుంచి గుజరాత్ చేరుకున్న ఎక్తా యాత్ర








**అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం.డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** దేశ తొలి ఉప ప్రధాన మంత్రి, హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మేరా యువ భారత్, కేంద్ర యువ జన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎక్తా యాత్ర లో బీజేవైఎం యూత్ లీడర్ గవిరెడ్డి త్రినాథ్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా వీరికి బీజేవైఎం జాతీయ పాలసీ మేకింగ్ %డ%రీసెర్చ్ కన్వినర్ వినయ్ జవేరి మెమంటో తో ఘనంగా సత్కరించారు,డిసెంబర్ 24 న ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ యాత్ర మొదలయ్యి ముంబై, మహారాష్ట్ర, డామన్, డయ్యు, దాద్ర నగర్ హవెలి, మీదుగా సూరత్ నుంచి గుజరాత్ వడొదార లో డిసెంబర్ 2న రోడ్ యాత్రతో ముగిసిందనీ వారు పేర్కొన్నారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 36 మంది ప్రతి నిధులు పాల్గొన్నమన్నారు, అనంతరం వారిరువూరు మాట్లాడుతూ భారత దేశానికీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పలు సంస్థనాలు దేశం లో విలీనం చేయకుండ అప్పటి నిజాం పాలకులు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసేవారినీ, ఇవన్నీ చూసి చలించి పోయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దపదపాలు గా 562 సంస్థనాలను భారతదేశంలో విలీనం చేసారని అన్నారు, ఒకే దేశం లో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండరాదని సర్దార్ పటేల్ జి అభిప్రాయ పడేవారని అన్నారు,ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం మే సర్దార్ పటేల్ జి ధ్యేయం అన్నారు,ఈ యాత్ర లో భాగంగా ముంబై లోని ప్రసిద్ధి చెందిన సిద్ధి వినాయక దేవాలయం, దాద్ర నగర్ హెవీలి లోని నమో మెడికల్ ఎడ్యుకేషన్ %డ% రీసెర్చ్ సెంటర్, సిల్వసా లోని అత్యాధునిక, రోబోటికి, నవీన యంత్ర పరికరాలతో కూడిన నమో ఆసుపత్రి నీ బీజేవైఎం ప్రతినిధులతో సందర్శించమని అన్నారు,ఈ ఆసుపత్రి రోజు 6 వేల మంది కి ఉచిత వైద్య సేవలు అందిస్తుండటం విశేషం అన్నారు,గుజరాత్ బరోచి లో నుంచి వడొదర వరకు పాదయాత్ర విజయవంతం గా నిర్వహించుకుని వడొదర లో వున్నా ఐక్యత శిల్పం సర్దార్ వల్ల భాయ్ పటేల్ కు ఘన నివాళులు అర్పించామని తెలిపారు, ఈ ఎక్తా యాత్ర వల్ల భిన్నత్వం లో ఏకత్వం ను ప్రత్యక్షం గా అనుభూతి చెందమన్నారు,అనేక కీలక అంశాలు తెలుసుకోవడం జరిగిందన్నారు,ఈ యాత్ర కు తమను ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ మంత్రిత్వ శాఖకు, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు గారు కి ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, డామన్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభాగ్యులు, అనాధలకు అండగా రాజాన వీర సూర్యచంద్ర



**నర్సీపట్నం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మరొకసారి తన మానవతా గుణాన్ని ప్రతిఫలింపజేశారు. రాజకీయ విభాగంలో చురుకైన నాయకుడిగా మాత్రమే కాకుండా, అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచే సేవాభావం కలిగిన వ్యక్తిగా ఆయన మరోసారి నిలిచారు. బుధవారం నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని అనాధలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, సహాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులకు దుస్తులను పంపిణీ చేశారు. తీవ్రమైన శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో వారికి అవసరమైన బట్టలు అందించడం ద్వారా ఆయన మానవతకు నిలువుదొక్కినట్టు స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ, సమాజంలో ఉన్న ప్రతి మనిషికి కనీస జీవన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించడం ప్రతి బాధ్యత గల పౌరుడి కర్తవ్యమని అన్నారు. రాజకీయాలు ప్రజలకు సేవ చేయడానికి ఉన్న వేదిక మాత్రమేనని, అందుకు మించినది మానవత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటరమణతో పాటు పలువురు స్థానిక సభ్యులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇటువంటి మానవతా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని అభిలషించారు.

## నా తండ్రి చదువుతోపాటు సంస్కారం నేర్పించిన ఘనత ఆయనదే

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు( అఖండభూమి న్యూస్ డిసెంబర్ 3):** నా తండ్రి ముద్రగడ పద్మనాభం చదువుతోపాటు సంస్కారం నేర్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని రాజకీయాల్లో ఎలా ఉండాలో నా తండ్రిని చూసి నేర్చుకున్నానని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. తన నివాసంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమితులై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియాకు నాలుగు పేజీల లేఖ రూపంలో ఏడాది కాలంలో తన రాజకీయ ప్రస్థానంపై కొన్ని విషయాలు ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని గ్రామాల్లో అన్ని విభాగాల నుండి పూర్తిస్థాయిలో కమిటీలు వేసామని నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఆదరణ ఎక్కడ కోల్పోకుండా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు సహకరించి నా రాజకీయ ప్రస్థానంలో అన్ని విధాలుగా సహకరించారన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నేను పర్యటించినప్పుడు కొన్ని దశాబ్దాలు కాలం నుండి నియోజకవర్గానికి మా తాత ముద్రగడ వీర్రాఘవరావు, నా తండ్రి ముద్రగడ పద్మనాభం నియోజకవర్గంలో ప్రజలకు చేసిన సేవలను ప్రజలు గుర్తు చేస్తున్నప్పుడు చాలా సంతృప్తినిస్తుందని వాళ్లని ఆదర్శంగా తీసుకుని రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని గ్రామాల్లో ఇప్పటికే ప్రతి గ్రామంలో పర్యటించానని త్వరలోనే ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ బొల్లుమార వెంకటేశ్వర స్వామీ ఆలయ పునరుద్దణ పనులు చేపట్టాలి

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**

**చిలకలూరిపేట మార్చి 03 (అఖండ భూమి న్యూస్):** కొండవీడు కొండపై కొలువై ఉన్న శ్రీ బొల్లుమార వెంకటేశ్వర స్వామీ దేవాలయానికి చేరుకోవడానికి ఘాట్ నిర్మాణం చేయాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. ఆ గ్రామానికి చెందిన పలువురు దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతూ బాలాజిని కలిశారు. విషయంపై స్పందించిన బాలాజి గ్రామస్తులతో కలసి డిప్యూటీ సి ఎమ్, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెల్లాలని జనసేన జనవాణిలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ రావు కి అర్జీ అందించారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ యడ్లపాడు మండలం కొండవీడు కొండలలోని కొండపై వేంచేసి యున్న శ్రీ బొల్లుమార వెంకటేశ్వర స్వామి వారి ఈ దేవాలయం శ్రీ



కృష్ణ దేవరాయలు కాలంలో నిర్మించబడిన అతి ప్రాచీన దేవాలయం అని వివరించారు. ఈ దేవాలయానికి చేరుకోవడానికి సరైన మెట్ల దారి లేదని, అయినా స్వామీ వారిని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు దర్శించుకుంటూ ఉంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రియల్ నెలలో స్వామివారికి గ్రామస్తులందరు కలసి కళ్యాణం జరిపించి అన్న ప్రసాద వితరణ కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో ఘాట్ రోడ్డు నిర్మాణం గ్రామస్తులే స్వయంగా దారిని క్లీన్ చేస్తుండగా అటవీ శాఖ అధికారులు ఘాట్ రోడ్డునకు అనుమతి లేదని నిలిపివేశారని గుర్తు చేశారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే స్వామి వారికి ఘాట్ రోడ్డు నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని గ్రామ పార్టీ నేతలు మొక్కుకొని ఉన్నారని వెల్లడించారు. శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కూడా శాయ శక్తులా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆధ్యాత్మికంగా అతి ప్రాచీన మైన శ్రీ బొల్లుమార వెంకటేశ్వర స్వామీ దేవాలయాన్ని పునఃరుద్దరించి, స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణమునకు తగు అనుమతులు ఇప్పించి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు వచ్చే స్వామివారి కళ్యాణం నాటికి పూర్తి చేసేలాగా చేయాలని కోరారు.కార్యక్రమంలో యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, మండల ప్రదాన కార్యదర్శి పాపన హనుమంత రావు, కొత్తపాలెం గ్రామ ప్రధాన కార్యదర్శి పల్లె ఆదిబాబు, ఐలం హరిబాబు, కాకాని వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయం కొత్తపుంతలు తొక్కుతుంది : ప్రత్తిపాటి

**మారుతున్న ఆహారపు అలవాట్లు.. కాలానికి తగినట్టు రైతాంగం ఆలోచనలు.. సాగు విధానాలు మారితేనే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అన్న పేరు చిరకాలం నిలుస్తుంది...**

**రైతన్నా మీకోసం ముగింపు సందర్భంగా రైతాంగానికి పలు సూచనలు చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట మార్చి 03 (అఖండ భూమి న్యూస్):**" ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అన్న ఖ్యాతి చిరకాలం కొనసాగాలన్నా..రాష్ట్ర వ్యవసాయ విధానాలు ప్రపంచ సేద్యానికి ఆదర్శంగా నిలవాలన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన పంచసూత్రాల పై ప్రతిరైతు అవగాహన పెంచుకొని, ఆచరణలో పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన బుధవారం రైతుల్ని ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా వ్యవసాయంలో అనుసరించాల్సిన నూతన విధానాలు, సాగు మెళకువలపై ప్రజాప్రతినిధులు, కూటమిశ్రేణులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు తెలియచేసి, సాగువిధానంలో వారిని చైతన్యవంతుల్ని చేయడం జరిగింది. రైతన్నా మీకోసం కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల్లోని అంతర్యాన్ని ప్రతి రైతు అర్థం చేసుకోవాలి. మారుతున్న కాలానుగుణంగా.. ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లకు తగినట్టుగా రైతాంగం కొత్త పంటల సాగుపై దృష్టి సారించేలా చేయాలన్నదే ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రధానోద్దేశం. ప్రభుత్వం ప్రతిపాదించిన పంచసూత్రాల్ని సాగులో అమలుచేస్తే రాష్ట్ర వ్యవసాయం కొత్తపుంతలు తొక్కడం ఖాయం. తక్కువ నీటితో ఎక్కువ సాగు.. అధిక దిగుబడులు పొందడంపై దృష్టి పెట్టాలి. మార్కెట్లో ఎక్కువగా డిమాండ్ ఉన్న పంటలు, ప్రజలు విరివిగా వినియోగించే పంటల సాగుచేపట్టే దిశగా చేయాల్సిన మరో ఆలోచనే.. డిమాండ్ ఆధారిత వ్యవసాయం. అన్నింటి కంటే ముఖ్యమైన అంశమైన వ్యవసాయంలో సాంకేతికత ప్రతి రైతు విధిగా ఆచరించాల్సిన విధానం. తుపాన్లు, చీడపీడల ప్రభావం నుంచి పంటల్ని కాపాడుకోవాలన్నా.. నేలకు అనువైన పంటల్ని ఎంపిక చేసి, ఎక్కువ దిగుబడులు పొందాలన్నా .. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించక తప్పని పరిస్థితి. మూస ధోరణలకు భిన్నంగా రైతులు తప్పనిసరిగా సాగులో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టి, వాటిపై పూర్తి స్థాయిలో పట్టుసాధించాలి. అప్పుడే తక్కువ శ్రమ.. పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందగలరు. శ్రమించి పండించిన పంట ఉత్పత్తుల్ని సొమ్ముచేసుకోవడంలో అతి ముఖ్యమైంది ఫుడ్ ప్రాసెసింగ్ విధానం. తాము పండించే పంట ఉత్పత్తుల్ని తామే పలురకాలుగా ప్రాసెస్ చేసి నిల్వచేసి వినియోగదారులకు అందించడంద్వారా రైతులు మరిన్ని లాభాలు పొందే అవకాశాలు అధికంగా ఉన్నాయి. అందుకు అవసరమైన చేయూత అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయి. రైతులు చేయాల్సిందల్లా కొత్త పంటల్ని. సరికొత్త విధానాలతో సాగు చేసి.. అధిక దిగుబడులు సాధించడమే. పైన చెప్పినవన్నీ ఒకెత్తు అయితే.. రైతాంగానికి, సేద్యానికి ప్రభుత్వాల మద్ధతు అన్నింటి కంటే కీలకమైంది. ఈ దిశగా ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి అండగా నిలిచింది. ధరలు పడిపోయిన పలు పంటల కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. పొగాకు, మిర్చి, మామిడి, ధాన్యం కొనుగోళ్ల ను సకాలంలో జరిపి ఆయా పంటల రైతాంగానికి కొండం ధైర్యమిచ్చింది. ప్రస్తుతం చేపట్టిన పత్తి కొనుగోళ్ల లో కూడా రైతులకు అన్యాయం జరగకుండా కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర నాయకత్వం ఒత్తిడి తీసుకొస్తోంది. అలానే నియోజకవర్గ పొగాకు రైతులకు మేలు



చేసేందుకు ప్రభుత్వం గతంలో బర్లీ పొగాకు కొనుగోళ్లను విరివిగా చేపట్టింది. రైతు ఉత్పత్తుల కొనుగోళ్లలో రైతులకు నష్టం చేకూర్చేలా ఉన్న పలు నిబంధనల్ని మార్చడం.. సరళతరం చేయడంపై కేంద్రప్రభుత్వం వెంటనే దృష్టి సారించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాల సూచనలు, సలహాలకు అనుగుణంగా రాష్ట్ర రైతాంగం తాము అనుసరించే సాగు విదానాలతో పాటు పంచసూత్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వ్యవసాయ యంత్రపరికరాలు, టార్పాలిన్లు, ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, డ్రోన్లను రైతులకు సబ్సిడీపై అందించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. దానిలో భాగమే రైతుల ఇళ్లకు వచ్చి వ్యవసాయ సిబ్బంది, అధికారులు సేకరిస్తున్న వివరాలు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వసాయం.. సబ్సిడీ సకాలంలో అందించడంలో వ్యవసాయ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి. " అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# శ్రీశైలం దేవస్థానంలోరద్దీకారణంగా డిసెంబరు 8 వరకు స్పర్శ దర్శనం నిలుపుదల




**శ్రీశైలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలోభక్తుల రద్దీ కారణంగా డిసెంబరు 8వ తేదీ వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని పూర్తిగా నిలుపుదల చేశామని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేశారు. కాగా జ్యోతిర్ముడి ధరించిన శివదీక్షా భక్తులకు మాత్రం ఈ నెల 5వ తేదీ వరకు విడతల వారిగా అనగా ప్రతి రెండుగంటలకు ఒకసారి స్పర్శదర్శనానికి అనుమతించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన కార్తీకమాస శివదీక్షా విరమణ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు శివదీక్షా విరమణ కార్యక్రమం కొనసాగించబడుతుందన్నారు. అందుకే జ్యోతిర్ముడి ధరించిన శివదీక్షా భక్తులకు మాత్రమే స్పర్శదర్శనం కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 6,7, 8 తేదీలలో కూడా భక్తులరద్దీ కొనసాగే అవకాశం ఉందన్నారు. అందుకే 8వ తేదీ వరకు కూడా స్పర్శదర్శనం ఆన్‌లైన్ టిక్కెట్ల జారీని కూడా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ మూడురోజులు భక్తులందరికీ కూడా కేవలం శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతోందన్నారు. డిసెంబరు 8వ తేదీ వరకు సిఫారసు లేఖల ద్వారా వచ్చేవారికి కూడా స్పర్శదర్శనానికి అవకాశం ఉండదన్నారు. సర్వదర్శనం క్యూలైన్లలోని సాధారణ భక్తులకు ఎక్కువ సమయం వేచివుండకుండా ఉండేందుకుగాను ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలంకార దర్శనం ఏర్పాటు వలన భక్తులందరు కూడా సులభతరంగా శ్రీస్వామివారిని దర్శించుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. అయితే డిసెంబరు 5 తేదీ వరకు మాత్రం శ్రీస్వామివారి గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. భక్తులు ఈ మార్పును గమనించాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు

# మోటార్ సైకిళ్లను దొంగలించిన






**పుల్లల చెరువు డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మోటార్ సైకిల్ దొంగలించిన దొంగలు నుఅరెస్ట్ చేసిన సందర్భంగా పుల్లలచెరువు పోలీస్ స్టేషన్లో బుధవారం మార్కాపురం డి.ఎస్.పి యు నాగరాజు విలేకరుల సమావేశంలో చాకచక్యంగా మోటార్ సైకిల్ దొంగలించిన దొంగలను అరెస్టు చేసిన యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె అజయ్ కుమార్ ఎస్సై ఎల్ సంపత్ కుమార్ మరి సిబ్బందిలను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మార్కాపురం డిఎస్పి యు నాగరాజు వారిని పుల్లల చెరువు పోలీస్టేషన్లో అభినందించారు.. ఈ సందర్భంగా వారు కేస్ గురించి మాట్లాడుతూ

**29. వ తారీకు సాయంత్రం 6:** గంటల సమయములో ఈ కేసులో ఫిర్యాది అయిన పుల్లలచెరువు మండలం పాత చెరువు తండా గ్రామం మూడవత్ లక్ష్మా నాయక్, అను వ్యక్తి తన హీరో హొండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ని పుల్లలచెరువు గ్రామం మండలం లోని ఏపీ ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో నిలిపి, గుంటూరు పట్టణానికి బస్ లో వెళ్ళిన సమయములో, అదే రోజు రాత్రి సదరు మోటార్ సైకిల్ ని దొంగలించినందుకు గాను పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ కేస్ నమోదు చేసి దర్యాప్తులో భాగముగా పులల్లచెరువు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ అయిన.ఎల్ .సంపత్ కుమార్ సిబ్బంది, ఈ కేసులో ముద్దాయిలు అయిన చొప్పరపు వేణు తండ్రి పేరు పెరయ్య, వయస్సు 20 సం.లు,-ముదిరాజ్, కూలీ పనులు గణేష్ పాలెం గ్రామం, వినుకొండ మండలం, చొప్పరపు సన్నీ తండ్రి పేరు పెరయ్య, వయస్సు 25 సం.లు, కులం ముదిరాజ్, కూలీ పనులు గణేష్ పాలెం గ్రామం, వినుకొండ మండలం, అను వ్యక్తులను ది.03వ తేది ఉదయం 10.10 గంటల సమయంలో పుల్లలచెరువు మండలం లోని ముటుకుల గ్రామ శివారులలో ఉన్న శ్రీ సంతాన వేణుగోపాలస్వామి గుడి వద్ద మధ్యవర్తుల సమక్షంలో ఇంక ఇతర పోలీస్ స్టేషన్ ల పరిధి మరో 10 మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసినందుకు గాను ఆయా కేసులలో ముద్దాయిలుగా నిర్ధారించి అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తెలంగాణ రాష్ట్రంలోని హాలియా బస్టాండ్ వద్ద దొంగలించిన మోటార్ సైకిల్ బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాదీనపరచుకొని. తదుపరి ఈ కేసులో ఇతర కేసులలో దొంగతనం చేసి పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, గణేష్ పాలెం గ్రామములోని ముద్దాయిల ఇంటి వద్ద దాచిన చోరీ సొత్తు/మోటార్ సైకిల్ లు అయిన పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ లో దొంగలించిన హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ గాను, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కేసు లో దొంగలించిన హొండా షైన్ మోటార్ సైకిల్ , గాను, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కేసు లో దొంగలించిన హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ గాను, దొనకొండ పోలీస్ స్టేషన్ కేసు లో దొంగలించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ గాను, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ కేసు లో దొంగలించినహీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ గాను, పాత గుంటూరు పోలీస్ స్టేషన్ కేసు లో దొంగలించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ గాను, పిడుగురాళ్ల పట్టణములో మద్యం షాప్ దగ్గరలో దొంగలించిన హొండా షైన్ మోటార్ సైకిల్ గాను,కారంపూడి గ్రామములో ఒక రెస్టారెంట్ దగ్గరలో దొంగలించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ గాను, నాగార్జున సాగర్ లోని లాడ్జి ముందర దొంగలించిన హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ గాను,నాగార్జున సాగర్ లోని స్నానాల ఘాట్ వద్ద దొంగలించిన హీరో గ్లామర్ మోటార్ సైకిల్ నలుపు, 2010 సంవత్సరం కంటే ముందు రిజిస్ట్రేషన్ అయినందున దాని రిజిస్ట్రేషన్ నెంబర్ రాలేదు, దాని ఛాయిస్ నెంబర్ లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీన పరచుకోవడమైనది. మొత్తం 11 మోటార్ సైకిల్ ల విలువ %=ం.10,00,000/- ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అజయ్ కుమార్ నేతృత్వంలో పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎల్.సంపత్ కుమార్ వారి సిబ్బంది, %ూ%.రమేష, వి.అరుణ్ కుమార్,- డి.వీరా%శీ%జనేయులు, ఎం. వాసు, సిహెచ్ . కాశీ బాబు స్.సత్యనారాయణ లను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు , మార్కాపురం డి.ఎస్.పి .యు .నాగరాజు వారిని అభినందించారు.

# మావోలిస్టు సానుభూతి పరులను పిలిపించి కౌన్సిలింగ్ చేసిన నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుత పరిస్థితుల్లో మరియు మావోలిస్టుల వారోత్సవాల నేపథ్యంలో నాతవరం కొయ్యూరు బార్డర్ లో ఉన్న ఏజెన్సీ గ్రామాల నుండి గతంలో మలేషియా మరియు సరుగుడు తాండవ దళంలో పనిచేసిన వారికి సహకరించిన వారు లొంగిపోయిన సభ్యులు సానుభూతిపరులను పిలిపించి బుధవారం నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ కౌన్సిలింగ్ చేయడమైనది వారి ప్రస్తుత జీవనశైలిలో ఏ పనులు చేస్తున్నారు తెలుసుకొని ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయము ఇవ్వద్దని ఏదైనా అనుమానితుల కదలికలు గమనించినట్లయితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించడమైనది అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకుని సత్ప్రవర్తన కోసం ఎమ్మార్వో గారి వద్ద బైండోవర్ చేయడం జరిగింది యువతకు భరోసాగా ఉద్యోగాల కొరకు అనకాపల్లి జిల్లా పోలీస్ తరఫునుండి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని రూరల్ సీఐ రేవతమ్మ తెలియజేశారు

# కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** బుధవారం రోజు యర్రగొండపాలెం మండలం మొగుల్లపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ మరియు మండల వైసీపీ నాయకులు ఏకుల. ముసలారెడ్డి, ఒంగోలు మూర్తి రెడ్డి,విజయ భాస్కర్, జబీబుల్లా, కొప్పర్తి ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు అర్బన్‌లో హౌసింగ్ అధికారుల తనిఖీ

**ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో గృహాలు మార్చి నాటికి పూర్తి చేయాలి..**



**నందికొట్కూరు డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు అర్బన్ లేఅవుట్‌లో బుధవారం హౌసింగ్ పీడీ హరి గోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్ తదితర అధికారులు సందర్శించారు.ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో గృహాలను త్వరగా పూర్తి చేయాలంటూ లబ్ధిదారులతో అధికారులు మాట్లాడారు. మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందిగా సూచించారు. సకాలంలో బిల్లులు విడుదల అవుతున్నాయని తెలిపారు. అర్బన్ 2.0 కింద మంజూరైన గృహాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు అమ్నిటీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెహ్రూనగర్‌లో 62 లక్షల చేపపిల్లల విడుదల

**మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే జయసూర్య..**



**నందికొట్కూరు డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడ్యాల మండలం, నెహ్రూనగర్ గ్రామంలో శ్రీశైలం బ్యాక్‌వాటర్ గోకరాజు కుంట వద్ద మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం మరియు చేపల ఉత్పత్తి పెంపునకు భాగంగా 62 లక్షల చేపపిల్లలను ఎమ్మెల్యే గిత్త జయసూర్య బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సహకార సంఘాలకు ఉచితంగా చేపపిల్లలను అందజేసిందని తెలిపారు. ఈ చేప పిల్లల విడుదలతో మండలంలోని చెరువుల్లో చేపల ఉత్పత్తి, ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. దీంతో మత్స్యకారుల కుటుంబాల జీవనోపాధి మరింత బలోపేతం అవుతుందన్నారు. మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం అందించడం, మత్స్య పరిశ్రమ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జయసూర్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు లోకానంద రెడ్డి, రామ్ రెడ్డి, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, గంగన్న, జిన్ను రాంరెడ్డి, రవి, చాకలి రామస్వామి, రంగస్వామి, వెంకట్ నాయుడు, వెంకటేశ్వర్లు, మండ్ల మోహన్,

# కాపవరపు నూకా పతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లిపాక గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాపువరపు నూకా పతి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. బుధవారం నూకాపతి దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై నూకా పతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు కాపవరపు మురళీకృష్ణ, సురేష్ లను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపువరపు ప్రకాష్ రావు, గద్దె మారుతి, కాపవరపు శివ, ఎంపీటీసీ పైలా శివరామకృష్ణ, దుల్ల అనిల్, కాపవరపు నాగు, కాపువరపురామాంజనేయులు, కాపవరపు రమణ, కాపవరపు చిన రాముడు, కాపువరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు






**గోకవరం, డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గోకవరం భవిత దివ్యాంగుల సెంటర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, రామసేన సభ్యులు పాల్గొని దివ్యాంగుల పిల్లలకు గిఫ్ట్‌లు అందజేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లల వెంట వచ్చిన తల్లిదండ్రులకు భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జనసేన టౌన్ కన్వీనర్ పదిలం మురళి, జనసేన యూత్ ప్రెసిడెంట్ దోసదోసచిన్న సుబ్బారావు, ఘాజింగం నాని, గని శెట్టి వెంకటేష్, చల్లపల్లి దుర్గాప్రసాద్, బి. హరికృష్ణ, అలాగే రామసేన సభ్యులు దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తాటికొండ సురేష్, తుమ్మల బుజ్జి, సూర్య ప్రకాష్ పాల్గొని పిల్లలకు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, దివ్యాంగుల పిల్లలకు ఎప్పుడు, ఎటువంటి అవసరం వచ్చినా తమ వంతు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమాజంలో దివ్యాంగుల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, అలాంటి ప్రయత్నాల్లో తాము ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ గౌరమ్మ, ఎంఈఓ%-%2 చిమ్మరాజు దొర హాజరై మాట్లాడుతూ, దివ్యాంగుల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. పిల్లలకు చదువు, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి స్వయంగా తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గోకవరం జర్నలిస్టు అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు, విద్యా కమిటీ చైర్మన్ నక్కా రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిత దివ్యాంగుల సెంటర్‌కు తమ వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని, పిల్లలకు ఏవైనా అవసరాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులు తమకు తెలియజేయాలని కోరారు. అనంతరం పిల్లలు, తల్లిదండ్రులకు భోజనాలు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. అలాగే పిల్లలకు గిఫ్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, రామసేన సభ్యులు, దివ్యాంగుల తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని వేడుకలను ఆనందంగా, విజయవంతంగా నిర్వహించారు.

## ధర్మవరంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముదునూరి

అన్నదానానికి ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ.15వేలు విరాళం




**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ డిసెంబర్ 3):** మానవ జీవితంలో ధైర్యానికి నిదర్శనంగా హనుమంతుడు ఉంటారని ఆంజనేయుని ఆలయం లేని గ్రామం ఉండదని ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జువ్వల వారి రామాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శనం చేసుకున్న మురళీ రాజు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయుని అభయం ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరారు.అనంతరం స్వామివారి అన్న సమారాధనకు తమ ట్రస్ట్ నుండి రూ.15 వేలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి,జువ్వల దొరబాబు,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ,బొల్లు నాగేశ్వరరావు,ముచ్చర్ల దాసు,పోకనాటి వెంకటేశ్వరరావు,దొడ్డిపట్ల కృష్ణ,జువ్వల శివ,గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమీ కళాశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో వినుకొండ రోడ్ నందు గల బుధవారం రోజు గౌతమి కళాశాల యందు ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల యందు. విద్యాను అభ్యసిస్తున్నటు వంటి వికలాంగ విద్యార్థులకు కళాశాలలో క్రీడలను నిర్వహించడం జరిగింది అనంతరం వికలాంగ విధ్యార్థుల చేత కేక్ కటింగ్ చేపించి విద్యార్థుల బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ త్రిపురారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని దివ్యాంగుల హక్కులను, గౌరవాన్ని ప్రోత్సహించడం, వారి శ్రేయస్సు గురించి అవగాహన పెంపొందించడం. ఈ ప్రపంచ వికలాంగల దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు శారీరక వైకల్యం ఉన్నప్పటికి, వారి ఆలోచనలు, సామర్థ్యం ప్రతిభ అపారమయినవని వారిని సమాజంలో భాగం చేయాలని ఆయన గుర్తు చేసారు దివ్యాంగుల పట్ల సానుభూతి కాకుండా, వారికి సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం కల్పించడం మన అందరి సామాజిక భాధ్యత అని విద్యార్థులకు గుర్తు చేసాడు.ఈ సందర్భంగా సమాజంలో వ్యక్తులు మనిషిని చూడాలి గాని మనిషిలోని అవిటితనాన్ని కాదని. మనిషి కళకి అవిటితనం అడ్డుకాదని. ఆత్మస్థర్యం అనేది వ్యక్తిని ఉన్నత స్థాయికి చేర్చుతుందని తెలియజేస్తూ. స్టీపెన్ హాంకింగ్ తన 21 వ ఏళ్ల వయసులో నాడి సంబంధిత వ్యాది సోకి శరీరం చచుబడి పోయినప్పటికి, తన పట్టుదల, ఆత్మస్థర్యంతో ప్రంపంచం మెచ్చిన సైద్దాంతిక శాస్త్ర వేత్తగా ఎదిగాఢని ఆయనలా మీరు ప్రపంచ స్థాయికి ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ తో పాటుగా అధ్యాపక అద్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం,సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలుజరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఘనంగా ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

కొత్తమాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం బుధవారం రోజు ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో వికలాంగుహక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ఆదేశాల మేరకు ప్రపంచ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్. ఇస్మాయిల్ మాట్లాడుతూ కొత్తమాసు శ్రీనివాస్ వికలాంగుడు అయినప్పటికీ తన తండ్రి గారి జ్ఞాపకార్థం గా కొంత మంది వికలాంగుల కు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సహాయం అందించాలని వారికి పది రకాల సరుకులు సహాయం చేయాలనే ఉద్దేశంతో వారికి వాటిని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వీహెచ్పీఎస్)యర్రగొండపాలెం నియోజ వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య,యర్రగొండపాలెం నియోజ వర్గ ప్రధాన కార్యదర్శి కణమాల కోటేశ్వరరావు,మురళి,టి. వెంకటేశ్వర్లు,ఏ. శ్రీను, ఎస్.కె నాసర్ వాలి,యమ్. నాగయ్య,యస్. వెంకట రెడ్డి,యమ్. చంటి తో పాటు తదితర వికలాంగులు పాల్గొన్నారు

## ప్రియాంక, రాహుల్ గాంధీ లను కలిసిన ముఖ్యమంత్రి





**హైదరాబాద్ డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం నాడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క %శ్రీబ% పార్లమెంటు సమావేశ మందిరంలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ లను మర్యాదపూర్వకంగా కలిసి, డిసెంబర్ 8, 9 తేదీలలో హైదరాబాదులో జరగనున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన వారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, కడియం కావ్య, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా రైతన్న మీకోసం వారోత్సవాలు ముగింపు.



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాలలో వారం రోజులుగా జరుగుతున్న రైతన్న మీకోసం వారోత్సవాలు నేటి గ్రామ సభతో ముగిసాయి. ఈరోజు ఎర్రగొండపాలెం రైతు సేవా కేంద్రం 3 పరిధిలో జరిగిన రైతన్న మీకోసం గ్రామసభలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, రైతన్న సేవలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుంది అనడానికి నిదర్శనం ఈ రైతన్న మీకోసం వారోత్సవాలు. వారం పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతు యొక్క సమస్యల గురించి స్వయంగా తెలుసుకోవడం జరిగింది. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి 20వేల రూపాయలు ఇస్తున్నారు, 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుస్తున్నారు, సబ్సిడీపై మేలైన విత్తనాలు ఎరువులు పంపిణీ చేస్తున్నాము, కాలువల పూడికతీత, సకాలంలో నీటి విడుదల, వాన నీటి సంరక్షణ, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందేలా మెరుగైన సాగునీటి విధానాన్ని రూపొందిస్తున్నారు, ఎంఎస్పి ద్వారా రైతుల దగ్గర నుండి పంటను కొనుగోలు చేసి ఆదుకుంటున్నారు అని తెలిపారు. ఎర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ ఈ గ్రామ సభలో ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో రబీ 2025 -26, ఖరీఫ్ 2026 -27, రబీ 2026- 27 యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది అని తెలిపారు. గూడూరి ఎరిక్షన్ బాబు రైతులతో కలిసి ముఖ్యమంత్రి లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు , ఎర్రగొండపాలెం మండలం టిడిపి అధ్యక్షులు వెంగల్ రెడ్డి , ఎర్రగొండపాలెం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ , వ్యవసాయాధికారి కే నీరజ , ఉద్యాన శాఖ అధికారి పి ఆది రెడ్డి , మండలం వివిధ స్థాయి కూటమి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం




**బెల్లంపల్లి డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు నగనూరి వెంకటేశ్వర గౌడ్ సూచన మేరకు బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం కొత్త బస్టాండ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందువుల పట్ల రేవంత్ రెడ్డి బ్రహ్మచారులకి ఒక దేవుడు ఇద్దరూ భార్యలు ఉన్నవారికి ఒక దేవుడు హిందువులకు మాత్రమే ముక్కోటి దేవుళ్ళు అని అనుచిత వ్యాఖ్యలు చేయడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హిందువులు ఓట్లు వేసి గెలిపించినందుకే హిందూ దేవతలను అవమానిస్తూ మాట్లాడుతున్నావా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.హిందూ దేవి దేవతలను అవమానిస్తే ఊరుకునేది లేదు అందువల్ల హిందువులకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ఈ హిందూ ద్రోహికి తగిన గుణ పాఠం చెబుతూ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి మరీ బుద్ధి చెప్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, కళ్ళేపల్లి నవీన్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు నల్లుల సంగీత,పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత,ఎర్రోజు శ్రీనివాస్, చింతకింది లావణ్య,రాజేశ్వరి,కోదాటి కళావతి,సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి,హరీష్,అల్లకాటి మహేష్,షేక్ గౌస్ బాబా,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# లేట్ అయినా-లేటెస్ట్ ఎంట్రీ తో జీవన్ రెడ్డి

-మున్సిపల్ కార్యాలయంలో హల్చల్..

-ఆఫీసులో రికార్డు సీసీ కెమెరాల పై తీవ్ర ఆగ్రహం..

-ఆఫీస్ కెమెరాలు పైసా వసూల్ రెడ్డి ఆపరేటింగ్ చేయడమేంటని ప్రశ్న..

-వసూల్ రెడ్డి సిగ్నల్ ఇవ్వనిదే ఆఫీసులో ఫైళ్ళు కదలడం లేదు..

-రాకేష్ రెడ్డి జోకర్ -పివిఆర్ బ్రోకర్.. ఇద్దరిదీ ఫెవికాల్ బంధం..

-ఢిల్లీ మే కుస్తీ - గల్లీ మే దోస్తీ..

-మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆరోపణలు..








**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఓటమిపాలయ్యాక రెండు సంవత్సరాలు లేట్ గా వచ్చి లేటెస్ట్ ఎంట్రీ తో అదరగొట్టారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి హల్చల్ చేసి ఆఫీసులో ఫైళ్ళు ఎప్పటినుండి పెండింగ్లో ఉన్నాయో అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గత కమిషనర్ హయంలో ఎన్ని హౌస్ నెంబర్లను కేటాయించారు. అసైన్డ్ భూములకు ఎన్ని ఇచ్చారు. ఇరిగేషన్ భూములకు ఎన్ని నెంబర్లు కేటాయించారు. వచ్చిన నిధులు ఎన్ని, దేనికి ఖర్చు చేశారు, వాటి వివరాలను ఇవ్వాలని రెండుసార్లు ఆర్టిఏ లో కోరిన ఎందుకు ఇవ్వడం లేదని సిబ్బందిని ప్రశ్నించారు. 15 రోజుల్లో పూర్తి వివరాలు ఇవ్వాలని సిబ్బందితో చెప్పారు. ఆఫీసులోని ప్రతి క్యాబిన్లో రికార్డు సీసీ కెమెరాలు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీసులో పెట్టిన కెమెరాలను పైసా వసూల్ రెడ్డి ఆపరేటింగ్ చేయడమేంటని, వసూల్ రెడ్డి సిగ్నల్ ఇవ్వనిదే ఆఫీసులో ఫైళ్లు కదలడం లేదని అన్నారు. వసూల్ రెడ్డి కారణంగా అధికారులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు భయపడి లంచాలకు అలవాటు పడి ఏసీబీ అధికారులకు బలికావద్దని, మిమ్మల్ని నేను కాపాడుకుంటానని సిబ్బంది కి భరోసా ఇచ్చారు. ఆఫీసులో ఏర్పాటుచేసిన రికార్డు సిసి కెమెరాలను వెంటనే తొలగింపజేయాలని కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ రవిబాబు ను ఫోనులో సూచించారు. అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పైసా వసూల్ రెడ్డికి ఏం అధికారం ఉందని ఆఫీసులో ఏర్పాటుచేసిన కెమెరాలను పర్యవేక్షిస్తాడని ప్రశ్నించారు. తను అధికారంలో ఉన్నప్పుడు వివిధ సంఘాలకు ఇచ్చిన భూములను బెదిరించి లాక్కోవడానికి చూస్తున్నాడని ఆరోపించారు. పివిఆర్ చేస్తున్న అక్రమాలు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి తెలియవా, తెలిసిన చూస్తూ కోరుకుంటున్నాడా అని ప్రశ్నించారు. రాకేష్ రెడ్డి ది, వినయ్ రెడ్డి ది ఫెవికాల్ బంధమని, ఢిల్లీ మే కుస్తీ గల్లీ మే దోస్త్ అని వర్ణించారు. జనతా గ్యారేజ్ లో రెండు కేసులు నమోదయ్యాయని వీటిని పింకు బుక్కులో ఎక్కిస్తామన్నారు. వసూల్ రెడ్డిని వదిలిపెట్టేదే లేదన్నారు. ఆర్మూర్ ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చిన జీవన్ రెడ్డి జనతా గ్యారేజ్లో ఫిర్యాదు చేయాలన్నారు.

**జీవన్ రెడ్డి జనతా గ్యారేజ్- వినయ్ రెడ్డి పివిఆర్ గ్యారేజ్**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వెంకటేశ్వర కాలనీలోని పాత ఇంటిని జనతా గ్యారేజ్ గా మారిస్తే - కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి తను ఉంటున్న నివాసాన్ని పివిఆర్ గ్యారేజ్ గా మార్చడంపై ఈ గ్యారేజ్ ల లొల్లి ఏంటని పట్టణ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. వారు ఉంటున్న నివాసాలకు ఒకరు జనతా గ్యారేజ్ మరొకరు పివిఆర్ గ్యారేజ్ గా నామకరణం చేశారు. గత నాలుగు రోజులుగా జీవన్ రెడ్డి, వినయ్ రెడ్డిలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకోవడం పై పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. రాజకీయాల్లో ఆర్మూర్ రాజకీయమే వేరయా.. ఎంత చెప్పినా ఎవరికి అర్థం కాదయా..

# పంతం నెగ్గించుకున్న రాజగోపాల్ రెడ్డి ఊరి బయటే మద్యం దుకాణాలు..!!!



**మునుగోడు నియోజకవర్గం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుం టారు. ఈక్ర మంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సంద ర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వా ల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమ తివ్వాలని సూచించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగో పాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుం టుందని అభిప్రాయపడుతున్నారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓన ర్లుకు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకా లు జరపాలని.. అలానే పర్మిట్రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపా ల్రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే. అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్ లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించనట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## స్థానిక సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ సీపీఎం జిడిపి అభ్యర్థులను గెలిపించండి....

– 14వ వార్డులో కూటమి అభ్యర్థి వెంకట్రామారావు విస్తృత ప్రచారం



**భద్రాచలం, డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ సిపిఎం జిడిపి సర్పంచ్ అభ్యర్థి తోపాటు వార్డు సభ్యులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు కూటమి బలపరిచిన సిపిఐఎం అభ్యర్థి ఎర్రం శెట్టి వెంకట రామారావు కోరారు. బుధవారం అశోక్ నగర్ కొత్త కాలనీలో నిర్వహించిన మహిళా జనరల్ బాడీ సమావేశంలో ఎర్రశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ... కొత్త కాలనీ ఏర్పడిన నాటి నుండి సిపిఐఎం పోరాట ఫలితంగానే సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు నిర్మాణాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలు కనీసం కొత్త కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆయన ఆరోపించారు. కాలనీలో ఏ సమస్య వచ్చినా సొంత బిడ్డల నిలబడే సిపిఎం అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ప్రతి సంవత్సరం వరదల సందర్భంగా ఈ ప్రాంతంలో ప్రజలకు అండగా నిలిచేది కేవలం సిపిఎం కార్యకర్తలేనని వెంకట రామారావు గుర్తు చేశారు.ఈనెల 11 వ తారీకున జరిగే భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణతోపాటు 20 వార్డులలో కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు,శాఖ కార్యదర్శిలు ఝాన్సీ,వెంకటరమణ,పూర్ణిమ సభ్యులు జాజ కళావతి,హైమావతి,సరోజిని రమణ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్: 'గ్రామ పంచాయతీల ఆదాయం పెరిగింది'...!!




**గట్టుప్పల్ మండలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల పుణ్యమాని గ్రామ పంచాయతీలు ఆదాయం పెరిగింది. గట్టుప్పల్ మండలంలోని 7 గ్రామ పంచాయతీలో పోటీ చేసిన అభ్యర్థులు ఇంటిపన్ను, నీటి పన్ను చెల్లించి నామినేషన్ ఫారంకు రసీదు జత చేయాలనే నిబంధనతో గట్టుప్పల్లో రూ.2.6 లక్షలు, శేరిగూడెంలో రూ.85 వేలు, అంతంపేటలో రూ.60 వేలు, వెల్మకన్నె రూ.40 వేలు, తేరట్పల్లిలో రూ.1.2 లక్షలు, నామాపురంలో రూ.30 వేలు వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

## జర్నలిస్ట్ ధర్నాలో చండూరు వాసులు...!!!



**చండూరు మండలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ లో జరిగిన జర్నలిస్టుల మహా ధర్నాలో చండూరుకు చెందిన జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) ప్రింట్ మీడియా మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పిస్తామని చెప్పిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు...

అఖండ భూమి

గురువారం 04-12-2025

# శాంతిఖని గనిని రక్షించుకుందాం

కార్మికులకు,కార్మిక కుటుంబాలకు సమర శీల పోరాటాలకు సిద్ధంకండి!!

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట స్వామి పిలుపు



**బెల్లంపల్లి డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బుధవారం శాంతిఖని గని మీద ఉదయం 7:00గంటలకు శాంతిఖని మైన్ భవిష్యతు విషయంపై అత్యవసర గేట్ మీటింగ్ అధిష్టానం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ మీటింగ్ కీ అధ్యక్షత పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ మైన్ లో గత 28రోజుల నుండి బొగ్గు ప్రొడక్షన్ ఆగిపోయిన దానికోసం గేట్ మీటింగ్ లో మిట్టపల్లి వెంకటస్వామి సుదీర్ఘమైన ప్రసంగం ద్వార కార్మికులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి కంపనీ బెల్లంపల్లి ఏరియాలో 90 సంవస్తారాలు,సింగరేణి కంపనీకి సిరులు అందించిన బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని మైన్ లో కొన్ని సంవత్సరాలుగా లాంగ్ వాల్ ప్రాజెక్టు పేరుతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.మొదట అండర్ గ్రౌండ్ లో టన్నల్ బెల్ట్ ఎరెక్షన్ యుద్ధప్రతిపాదిక మీద చేయడం జరిగిందన్నారు.సింగరేణి యాజమాన్యం అధికారులు ప్లానింగ్%ద% ప్రాజెక్ట్ రిపోర్టు ప్రకారం పనులు నిర్వహించారా ? నిర్వహించలేదా ? అలాగే మొదట ఎస్డీఎల్ యంత్రాలతో రెండోవది ఏఎం -50 లతో మూడోవది సీఎంఆర్ యంత్రాలతో ఈ ప్రాజెక్టులో ఏవి కూడా సక్సెస్ అవుతాలేవని చివరగా బొల్టర్ మీషన్ (బీఎం) ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.సింగరేణి అధికారుల పర్యవేక్షణ లోపంతో గతంలో ప్రాజెక్టు ఆఫీసర్లుగా ఈ గనికి పనిచేసిన అధికారుల తప్పిదాల వల్ల లూజు కోల్ తీసుకోవడం జరిగింది.అలాగే సింగరేణి కంపనీ దీర్ఘకాలిక ప్రయోజనాలు కాపాడాలని చిత్తశుద్ధి అధికారులకు లేకపోవడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు.కంపెనీ ప్రగతికి సింగరేణి అధికారులు సమన్వయంగా పనిచేయవలసిన అవసరాన్ని గుర్తించకపోవడం కనుక 28 రోజులుగా ప్రొడక్షన్ నిలిపివేయబడింది.కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురిఅవుతున్నారన్నారు.కార్మిక వర్గానికి ఈ గని విషయంలో భరోసా కల్పించడంలో సింగరేణి అధికారులు చొరవ తీసుకోకపోవడం శోచనీయమన్నారు.శాంతిఖని గనిలో పనిచేస్తున్న మైనింగ్ అధికారులు మెకానికల్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం నేను అంటే నేను అనే అహంతో పనిచేయడం వల్ల ఈ గనికి నష్టం జరుగుతుందన్నారు. జేఎంఎస్ ప్రైవేట్ కంపెనీ అధికారులు సహకరించకపోవడం సింగరేణి యాజమాన్యంతో ఈ ప్రైవేట్ కంపెనీకి టెండర్ షెడ్యూల్ లో ఉన్న టెర్మ్స్ %ద% కండిషన్స్ ను ఇంప్లిమెంట్ చేయకపోవడం అధికారులు వారిపై కఠ్రపెత్తనం చేయడం వల్ల ఈ ప్రైవేట్ కంపెనీకి సింగరేణి అధికారులకు సమన్వయం లోపించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత సాధించలేకపోతున్నామన్నారు. సింగరేణి ఉన్నత యాజమాన్యం ఈ ప్రాజెక్టు విషయంలో గతములో జరిగిన తప్పిదలను సరిచేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అధికారుల తప్పిదల వల్ల జరిగిన నష్టాన్ని విచారణ చేసి అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రగతి పనికోసం పనిచేయాలన్నా కన్సెప్ట్ తో పనిచేయాలి. అలాకాకుండా సేవా దృక్పథం లేకపోవడం కంపెనీ బాగుకోసం పని చేయకపోవడం అంతా నేనే అనే అహంతో పనిచేయడం సమిష్టి భావజాలం లేకపోవడం లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న అధికారుల విధానాల వల్ల కంపెనీకి అపారమైన నష్టం జరుగుతుంది.గని మేనేజర్ ను ఫెయిల్ చేయాలని,కొందరు అధికారులు,ఆయన సూచనలు పాటించకపోవడం గౌరవ ఏజెంటు సూచనలు పాటించకపోవడం జీయం ఆదేశాలు అమలు చేయకపోవడం వల్ల నష్టం జరుగుతుందన్నారు.అందువల్ల సింగరేణి ఉన్నత యాజమాన్యం తక్షణమే లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలి,సింగరేణి కంపెనీలో లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో బెల్ట్ ఎరెక్షన్ అనుభవం ఉన్న అధికారులను తక్షణమే తీసుకోరావాలి,సరిపడు మెటీరీయల్ సప్లయ్ చేయాలి,శాంతిఖని మైన్ లో ఒక టన్నుకు ఉత్పత్తి అయ్యే ఖర్చును తగ్గించే విధంగా అధికారులు కార్మికులు కృషి చేయాలి.మెకానైజేషన్ గనులలో ఉత్పత్తిలో భాగస్వామ్యం మెకానైజేషన్ అధికారులదే ఉంటుంది. మైనింగ్ అధికారులు సాధారణ అజామాయిషీ మాత్రమే చేయాలి,గనిలో సౌత్ సెక్షన్ లో పని స్థలాలను ఏర్పాటు చేసుకొని నాలుగు ఎస్డీఎల్ లను ఏర్పాటు చేసి యాజమాన్యమే కార్మికులకు ఉత్పత్తి తీసుకోరావడానికి ప్రయత్నం చేయాలన్నారు.

1. బెల్ట్ ఎరెక్షన్ పనిలో నైపుణ్యత లేని కారణంగా బెల్టులు తెగిపోవడం బెల్టులు జామ్ కావడం పలు దఫాలుగా బ్రేక్ డౌన్ కావడం జరుగుతున్నది. బెల్టు అలాట్మెంట్ లో జరిగిన నష్టాలను సరిచేసి ఈ ప్రాజెక్టును నడపాలి.

2. గనిలో టాపు నుండి సైడ్ ల నుండి ఊట ద్వారా వస్తున్న నీటిని పంపుల ద్వారా మరియు వేరే మార్గం ద్వారానైనా డిప్పులకు పంపించాలి.

3. బెల్ట్ కిందికి మలుమ వచ్చి జామ్ కాకుండా మలుమను మరో దిక్కుకు డైవర్ట్ చేయాలి. బెల్ట్ ఎరెక్షన్ సరిచేసి లెవల్బాటుతో అలట్మెంట్ చేసి బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకోవాలి.

4. మెకానైజేషన్ మైనింగ్ అధికారులు, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లు,సీఓపీ లు, ఇంజనీర్స్,సూపర్వైజర్స్,కార్మికులు ఈ గని మనది అని నడుపాలి.కంపనికి లాభాలు తేవాలి,

5. 13వ లెవల్ 75 %న్గూ% పంపు పెట్టి 13 లెవల్ డ్యామును ఓవర్ ఫ్లో లేకుండా చేయాలి.

6. 27వ లెవల్ డ్యాము ఓవర్ ఫ్లో అయినప్పుడు ఆ నీటిని బెల్ట్ డీప్ వెంబడి కాలువ ద్వారా 31 లెవల్ బెల్ట్ డీప్ వరకు కట్టి 31వ లెవల్ నుండి సౌత్ 1 డీప్ వరకు మళ్లించాలి, దాని వల్ల 23వ లెవల్ బెల్ట్ టెల్ ఎండ్,33 లెవల్ గేర్ హెడ్ మరియు 33 లెవల్ బెల్ట్ టెల్ ఎండ్ జామ్ కాకుండా బెల్ట్ (బెల్ట్ డీప్ బెల్ట్స్) వెంబటి మలుమ కొట్టుక రాకుండా చూడాలి.

7. 48 లెవల్ డ్యాములో 350 హెచ్పీ పంపును నడిపించాలి.

8. 42 లెవల్ బంకర్ బెల్ట్ కు 1400ఎంఎం సెక్షన్ ఉన్నది,దానికి కనీసం 1000ఎంఎం బెల్ట్ వాడాలి,

9. బంకర్ల క్రింద చూలిలను బాగుపరిచి బొగ్గు క్రింద పడకుండా చేయాలి.

10. 48 లెవల్ బెల్ట్ లేవలింగ్ చేయాలి, దాని గేర్ హెడ్ మరియు లూప్ టేకర్ నీటిలో ఉన్నది, దానిలో నీరు నిల్వకుండా చేయాలి.

11. 48 లెవల్ నుండి డ్రింకింగ్ వాటర్ లైను ను మార్చి 44 లెవల్ నుండి వేయాలి.

12. 37 లెవల్ బెల్ట్ డీప్ ఉన్న ఎస్డీఎల్ ను నడిపి తొందరగా సౌత్ సెక్షన్ రిటర్న్ ఎయిర్ వే చేయాలి.

13. 48 లెవల్ మరియు బెల్ట్ డీప్ 34 లెవల్ నుండి 36 లెవల్ వరకు బ్యాడ్ రూఫ్ క్లియర్ చేయాలి.

14. బెల్ట్ డీప్ 23 లెవల్ నుండి బెల్ట్ డీప్ 36 లెవల్ వరకు బెల్ట్ వెంబడి నడువడానికి దారి క్లియర్ చేయాలి.

15. అన్ని బెల్టులకు 1000 ఎంఎం కు తగ్గకుండా బెల్టులు వేయాలి.

16. 40 లెవల్ డ్యామ్ పంపు డెలవరి లీకేజీలను బంద్ చేయాలి.

17. బొల్టర్ మిషన్ తో పాటు సౌత్ లో నాలుగు %ాణూ% లను పెట్టి సింగరేణి కార్మికులతో లూజ్ కోల్ ను తీస్తూ గనిలో ఉన్న ఈ లూజ్ కోల్ ను ఈ 2 సం.లు ప్రొడక్షన్ తీయాలి.

18. ఈసీ పర్మిషన్ ను త్వరగా తెప్పించి మైన్ ను భవిష్యత్తును పెంచడానికి కృషిచేయాలి. బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్ గారు మాట్లాడుతూ పై విషయాలపై సింగరేణి గుర్తింపు సంఘంగా మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీలలో అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తెలియజేసిన పరిష్కరించపోవడం శోచనీయం. ఈ ప్రాజెక్ట్ లో సుమారుగా 200 మిలియన్ టన్నుల కోల్ ఉన్నది, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్ ద్వారానే బొగ్గును తీయాలని తలంపును విరమించుకొని ఇదే మెకానైజేషన్ తో కార్మికులతో తీయించడానికి ప్రయత్నం చేయాలి, ఇదే నినాదంతో కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని కార్మిక వర్గానికి, కార్మిక కుటుంబ సభ్యులకు, అన్ని ట్రేడ్ యూనియన్లకు,అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాము.శాంతిఖని గని పరిరక్షణ ధ్యేయంగా శాంతిఖని గనిని రక్షించుకుంటాం అనే లక్ష్యంతో కార్మిక వర్గం పోరాటాలకు సంసిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో చిప్ప నరసయ్య,శాంతి గని మైన్ అసిస్టెంట్ సెక్రటరీ మంతెన రమేష్, కాశీపేట పిట్ సెక్రటరీ మీనగు లక్ష్మీనారాయణ,అసిస్టెంట్ సెక్రటరీ, రాజేందర్,శాంతి గని సేఫ్టీ కమిటీ సభ్యులు,మైన్స్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు,క్యాంటీన్ కమిటీ సభ్యులు,అలాగే కాశీపేట మైన్ మైన్స్ కమిటీ సభ్యులు దాడి రమేష్, మహంకాళి సంతోష్,రత్నం ప్రవీణ్,పొట్ల రాయలింగు,భాస్కర్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,బొంకురి రామచందర్,శ్రీకాంత్ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది...

# జర్నలిస్టుల మహా ధర్నా విజయవంతం....



**హైదరాబాద్ డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** 12 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ లోగల సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా అనూహ్య రీతిలో విజయవంతం అయ్యింది. టి యు డబ్ల్యూ జే పిలుపుకు స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాదు తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావడం విశేషం. జర్నలిస్టులో నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఆందోళన చేయడం ఇదే ప్రథము అని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమస్యతోపాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ, జవహర్లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ మహా ధర్నాలో వారు భాగస్వామ్యులు అయ్యారని పలువురు నేతలు తెలిపారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె విరహత అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమరు, ఎంఏ మాజీద్, జాతీయ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, ఐజేయు జాతీయ నాయకుడు కే సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రిక సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, కార్యదర్శి అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి రమేష్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, కార్యదర్శి కేవస్ హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి యాదగిరి, కే శ్రీకాంత్ రెడ్డి, మధు గౌడ్, ఫైసల్, హెచ్ యు జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ రాజేష్, ఉర్దూ జర్నలిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకిటి మంజుల, కళ్యాణం రామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి....

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య డిమాండ్....



**ఆలేరు డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ మహానగరం పరిధిలో హెచ్ఐఎల్టిపి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో నాచారం పరిధిలోని పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను తప్పు పడ్డారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రతి పనికి ఒక్కో దేవుడు....

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,,,



**హైదరాబాద్ డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** భారతదేశంలో ఒక్కో పనికి ఒక్కో దేవుడిని ప్రార్థించడం మన దేశ ప్రజల ఆచారం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెళ్లి చేసుకోవడానికి హనుమంతుడు, పెళ్లిళ్లు చేసుకునే వారికి ఇంకో దేవుడు, మందు తాగే వాళ్లకు ఒక దేవుడు, ఎల్లమ్మ, పోచమ్మ, పప్పు తినేటోళ్ళకు మరో దేవుడు అని దేవుళ్ళపైనే మనకు ఏకాభిప్రాయం లేదని అన్నారు. నిజంగా హిందువులు అంటే చులకనగా కనపడుతున్నట్టే ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హిందూ సంఘాలు భగ్గుమన్నాయి.....

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సత్యనారాయణ నామినేషన్ దాఖలు



**మోట కొండూరు డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దడిగే సత్యనారాయణ బుధవారం నాడు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలు అవకాశం ఇస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్కైలాబ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు....

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరిన మల్లేశం...



**రాజపేట డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నేమిలే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ కొలిపాక మల్లేశం బుధవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా మల్లేశం మెడలో కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అన్ని పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు...

## గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధును గెలిపించాలి....

గ్రామ ప్రజలను కోరిన కాంగ్రెస్ నాయకులు....





**ఆలేరు డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** గ్రామాలలో మౌలిక సదుపాయాలు, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కంతి మధు ను గెలిపించుకొని, గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఎస్ విజయకుమార్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కంతి మధుకు మద్దతుగా ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి మధును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చిన్నతనం నుండే పని చేస్తున్న కంతి మధు సేవలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల మధ్యన నిలబెట్టిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజలు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి సలీం, బీజని భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, వార్డు సభ్యులుగా బరిలోకి దిగిన దూడల శ్రీధర్, చిలుకు నాగరాజు, అయిల యాకయ్య, బోదాసు నర్సింగారావు, దూడల సంతోష, కంతి బిక్షపతి, బాలరాజు, పెండ్యాల సత్యనారాయణ, పుట్టల పరుశురాం, పెండ్యాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు....

## ఉత్తమ ఏపీఎం గా అవార్డును స్వీకరించిన నరసింహ



**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా డిఆర్డిఓ పి నాగిరెడ్డి చేతులమీదుగా ఆత్మకూర్ ఎం మండల సమాఖ్య ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న గోదాసు నరసింహ జిల్లా ఉత్తమ ఏపీఎం గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ఏపీఎంగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా అధికారులకు, ఉత్తమ ఏపీఎంగా ఎన్నిక కావడానికి సహకరించిన సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

## స్కాలర్షిప్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం...!!!

పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం



**చందూరు మండలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చందూరు మండలంలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్స్ దరఖాస్తు చేసుకోవడానికి రాజీవ్ విద్యా దీవెన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఎస్సీ, ఎస్టీ బాలబాలికలకు, 9వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇట్టి అవకాశం కలదు అని మండల విద్యా అధికారి వి. సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు అప్లై చేసుకోవడానికి కావలసినవి ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, చదివే పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ లేదా పోస్ట్ ఆఫీస్ అకౌంట్, విద్యార్థి యొక్క పాస్ ఫోటో కలిగి ఉండాలి. ఈ పథకం కింద 8వ తరగతి వరకు చదువుతున్న వారికి బాలురకు 1000/- రూపాయలు బాలికలకు 1500/-రూపాయలు 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు బాలికలకు 3500/- బాలురకు 3000/- రూపాయలు చొప్పున ప్రతి సంవత్సరము వారి యొక్క ఎకౌంట్లో జమ అవుతాయి. ప్రతి సంవత్సరము అప్లై చేయవలసిన అవసరం లేదు. ప్రతి సంవత్సరము విద్యార్థి చదువుతున్న పాఠశాల నుండి బోనఫైడ్ తో రెన్యువల్ అవుతది. అయితే వారు తీసే ఎకౌంటు వారి యొక్క బ్యాంకుకు ఆధార్ లింక్ పై ఉండాలి. అదేవిధంగా పోస్ట్ మెట్రిక్ అనగా ఇంటర్మీడియట్ డిగ్రీ వాళ్లకు కూడా ఈ అవకాశం కలదు. ఇంటర్మీడియట్ వాళ్లకు 12000/- రూపాయలు డిగ్రీ చదివే వారికి 20 వేల రూపాయలు మరియు విదేశాల్లో విద్యా కొరకు అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద 20 నుండి 30 లక్షల రూపాయలు పొందే అవకాశం కలదు..

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు మల్లికార్జున్ కార్గేను ఆహ్వానించిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఎంపీలు.



**హైదరాబాద్ డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 8, 9 తేదీలలో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2025 సదస్సుకు హాజరు కావాలని కోరుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గేను బుధవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కర్, అనిల్ యాదవ్, కడియం కావ్య లు న్యూఢిల్లీలోని మల్లికార్జున కార్గే నివాసానికి వెళ్లి, మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన ఆయన తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు.....

## జిల్లా బాలికల కబడ్డీ జట్టు విజయ దుందుభి



**ఆలేరు డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలో జరుగుతున్న 51 రాష్ట్రస్థాయి బాలికల జూనియర్ కబడ్డీ పోటీలలో భాగంగా మంగళవారం నాడు జరిగిన పోటీలలో సంగారెడ్డి జిల్లా జట్టు పై యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు 26, 27, బుధవారం నాడు జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ లో నిర్మల్ జిల్లా జట్టుపై 31, 49 పాయింట్లు విజయ దుందుభి మోగించిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య చెప్పారు. క్రీడాకారులను, కోచ్ నిర్మల, మేనేజర్ సాత్వికలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి, కోశాధికారి గంధమల్ల కుమార్, సహాయ కార్యదర్శి చిందం కుమార్, సూరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూలచంద్ర కుమార్, కార్యవర్గ సభ్యులు మంగళగిరి నరేష్, రాహుల్, ఈశ్వర్ లు అభినందనలు తెలిపారు. మరిన్ని విజయాలు సాధించి, జిల్లాకు జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు....

## మత్ భగవద్గీత కంఠస్థ పరీక్షలో బంగారు పథకం సాధించిన చండూరు వాసి...!!!



**చండూరు మండలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మైసూర్ లో జరిగిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దత్త పీఠం లో సోమవారం గీతా జయంతి సందర్భంగా సామూహిక మత్ భగవద్గీత పారాయణం, కంఠస్థ పరీక్షల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపించిన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం జరిపారు.అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నల్లగొండ జిల్లా చండూరు గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ కి గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా బంగారు పతకం పొందినట్లుగా ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మత్ భగవద్గీ పారాయణం చేయాలని తద్వారా మనః శాంతిని పొందాలని ఈ సందర్భంగా రాజకుమారి కోరారు. ఈ కార్యక్రమం కు సహకరించిన కంఠస్థ పరీక్షల కోసం నేర్పించిన గురువులకు, సహా పారాయణ కర్తలకు, కుటుంబం సభ్యులకు, బంధు మిత్రులకు, ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు...

## మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా : నియామక పత్రం..!!!



**హైదరాబాద్ (గాంధీభవన్) డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్)**: కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు(డీసీసీ)ప్రెసిడెంట్‌గా నియమితులైన శ్రీ పున్న కైలాస్ నేత టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంగళవారం రోజున వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న పున్న కైలాష్ నేత... ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ మాట్లాడుతూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం తగదు

మాజీ ఎమ్మెల్యే గొంగిడి....






**ఆలేరు డిసెంబర్ 3.(అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ మహానగరం%శ్రీశీఅఱ% హెచ్ ఐ ఎల్ టి పి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల కోట్ల రూపాయల విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్రను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు హైదరాబాదులోని నాచారంపారిశ్రామిక ప్రాంతంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డితో కలిసి పర్యటించిన ఆమె మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. ప్రభుత్వ విధానాలను మార్చుకోకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎంఎల్సీ సురభి వాణి దేవి, ఉమ్మడి నల్గొండ మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## తెలంగాణ ప్రజల హృదయాలలో చిరంజీవిగా శ్రీకాంత్ నిలిచిపోతారు

శ్రీకాంత్ కు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్....



**ఆలేరు డిసెంబర్ 3.(అఖండభూమి న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విద్యార్థి నాయకులు కాసోజ్ శ్రీకాంత్ చారి తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాలలో నిత్యం చిరంజీవిగా జీవిస్తారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం నాడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి త్యాగాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. నేటి ప్రజా ప్రభుత్వం అమరవీరుల ఆశయాల సాధన కోసం, అమరవీరుల కలలను నిజం చేసేందుకు నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు....



## శ్రీకాంత్ త్యాగాన్ని తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరువదు

మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు....

**ఆలేరు డిసెంబర్ 3. (అఖండభూమి న్యూస్):** స్వరాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాన్ని తృణప్రియంగా అర్పించిన కాసోజు శ్రీకాంతు చారి త్యాగాన్ని తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరువదని రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఆమె శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు.....

## అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ, రైతు సంఘం నాయకునికి 10,000 ఆర్థిక సహాయం అందజేత



**దేవనకొండ డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రానికి చెందిన సిపిఐ రైతు సంఘం నాయకుడు మాల వెంకటేశ్వర్లు కు వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి లు తెలిపారు. బుధవారం సిపిఐ మండల ప్రతినిధి బృందం వెంకటేశ్వర్లును పరామర్శించి అతనికి అందుతున్న వైద్యారోగ్య సేవలు గురించి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, మండల నాయకులు కండప్ప, ప్రసాదు, హరిచంద్ర,తిమ్మప్ప, శేఖర్, వీరాంజి, కృష్ణ, రాజశేఖర్, ఆచారి, దస్తగిరి, జహంగీర్ హనుమప్ప, లోకేష్, రామాంజి, బజారి, పెద్ద రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మూడు సీజన్ల పంటల ప్రణాళికలో రైతులు పలు సలహాలు,సూచనలు అందించాలి.

**ఎంపీపీ తోట రవి**



**డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** ఈ సీజన్ తో పాటు వచ్చే ఏడాది రెండు సీజన్లకు నిర్వహించే పంటల ప్రణాళికలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సలహాలు,సూచనలు అందించాలని ఎంపీపీ తోట రవి పిలుపునిచ్చారు.కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో పంటల ప్రణాళికపై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పన నల్లబాబు,ప్రసన్న పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ ఏఓ నాగం సుధామాధురి ఆధ్వర్యంలో కిర్లంపూడి,జగపతినగరం,చిల్లంగి రైతు సేవా కేంద్రాలలో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ ఏడాది రబీతోపాటు వచ్చే సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్లకు పంటల ప్రకారం ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని ఏఓ నాగం సుధామాధురి తెలిపారు.ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ శాఖ పరంగా తమకు కావలసిన విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే అభ్యుదయ రైతులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్జె చిరంజీవి,కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు,తూము కుమార్,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు,కాళ్ళ వెంకటేష్,గుడాల రాంబాబు మూడు గ్రామాల రైతులు,కూటమి నాయకులు వ్యవసాయ శాఖ సిబ్బంది మణికంఠ, రమ్య, మంజుష పాల్గొన్నారు.

# 40 లక్షలు ఉంటేనే నామినేషన్ వేయాలి

-16 కులాల నుండి ఒక్కరే నామినేషన్ వేయాలి..
-వెల్మల్ గ్రామంలో వీడిసి తీర్మానం..
-వేరొక అభ్యర్థిని బలపరిస్తే ఐదు లక్షలు జరిమానా..
-తీర్మానం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..
-సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన భోగ రాము..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పంచాయతీ ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరిగేలా చూడాలని పదేపదే చెబుతున్న, గ్రామాల్లో విడిసి సభ్యుల తీరు మారడం లేదు. ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో 16 కులాల వీడిసి సభ్యుల నుండి ఒక్కరే నామినేషన్ వేయాలని తీర్మానం చేసినందున వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తుడు భోగ రాము బుధవారం సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాకు ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ తోపాటు నందిపేట్ లోని ఎంపీడీవో, ఎస్సై లకు బుధవారం ఫిర్యాదు చేశారు. వెల్మల్ గ్రామంలో సర్పంచ్ పదవి జనరల్ కేటగిరీలో వచ్చినందున ఒక్కరే నామినేషన్ వేయాలని 16 సంఘాల పెద్దలు తీర్మానం చేసినట్లు తెలిపారు. తమ తీర్మానానికి వ్యతిరేకించి ఎవరైనా సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తే ప్రతిపాదించి బలపరచవద్దని హుకుం జారీ చేశారన్నారు. ఒకవేళ నామినేషన్ పత్రాలపై ప్రతిపాదన, బలపరిచినట్లయితే వారికి రూ.5 లక్షలు జరిమానా విధిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. ఈ హెచ్చరికలతో నామినేషన్ వేసే వారికి బలపరచడానికి ఎవరు ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో పోటీ చేసేవారు నలభై లక్షలు దగ్గర పెట్టుకొని, సంఘానికి 12 లక్షలు చెల్లించాలని డిమాండ్ జరిగిందన్నారు. రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో 16 కులాల సంఘాల వారు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నందున వారిపై చర్యలు తీసుకొని అందరూ పోటీ చేసే విధంగా చూడాలని ఆయన కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఎస్సైకు, ఎంపీడీవోకు ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకవేళ గ్రామం నుండి సర్పంచ్ పదవికి ఒకటే నామినేషన్ వేస్తే వెల్మల్ ఎన్నికను రద్దు చేయాలని భోగ రాము ఎన్నికల కమిషన్ అధికారులను కోరారు.

## క్రాంతి మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం

**దేవనకొండ డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవనికి అన్ని గ్రామాల నుండి విభిన్న ప్రతిభవంతులు దాదాపుగా 150 మంది హాజరు కావడం జరిగింది తరువాత అవికలాంగులు అందరు కలిసి ముందుగా ర్యాలీకి వెళ్లి ర్యాలీలో వికలాంగుల హక్కులను రక్షించాలి, వికలాంగులకు 5% రిజర్వేషన్ అమలు చేయాలి, వికలాంగులను అడ్డ పేర్లతో పిలవరాదు, వికలాంగులను సొంత పేర్లతోనే పిలవాలి, వికలాంగుల పొదుపు సంఘాలు వర్ధిల్లాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేయాలి అంటూ ర్యాలీని నిర్వహించి ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ర్యాలీ నిర్వహణ తరువాత స్టేజ్ పైకి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జ్యోతి, ఏపిఎం లక్ష్మమ్మ,ఎస్ఐ నరేష్, ఎంఈఓ తిమ్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ మేనేజర్ సుగుణాకర్, అన్నదాత వేణు మారాజ్,మరియు టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, జనసేన ఆలూరి ఇంచార్జి వెంకప్ప ఎంపీపీ లుముంబా, ఏపీవో రాజు నాయక్, టిడిపి యువ నాయకులు కాకర్ల శాంతి కుమార్,ఐ ఆర్ టి టీచర్స్, ఆర్డిటి సీఈవో ఏం పేరు చిన్న ఓబులేసు, ఆడిటి ఏరియల్ టీం లీడర్ ధనుంజయ, కార్యకర్తలు క్రాంతి మండల సమైక్య ప్రెసిడెంట్ ధోని బజారి పాల్గొనడం జరిగింది క్రాంతి మండల సమైక్య ప్రతినిధులు సంఘం సభ్యులు ఉద్దేశించి ముఖ్య అతిథులు ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ చట్టం పొందిపరచినట్లు సెక్షన్ 91 మరియు 92 మరియు 93 వీటి ద్వారా దివ్యాంగులకు ఈ చట్టాల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలియజేశారు .వీటి ద్వారా వికలాంగులకు అత్యాచారాలు జరిగిన అఘాయిత్యాలకు పాల్పడిన వారి పరికరాలకు దృశ్యం చేసిన ఈ సెక్షన్ ద్వారా రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని వికలాంగులకు ఏ న్యాయం కావాలన్నా చట్టాల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా ఏపిఎం లక్ష్మమ్మ మాట్లాడుతూ దివ్యాంగులకు పొదుపుల ద్వారా లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ నిధి కింద కూడా లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు బ్యాంకుతో అనుసంధానం చేసి లోన్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. మరియు దివ్యాంగుల జీవనోపాధి కోసం కోళ్ల పెంపకము పాడి పరిశ్రమ పొందుటకు తమ వంతు సహాయం అందిస్తామని తెలియజేశారు. రాజు నాయక్ మాట్లాడుతూ ఎనర్జీఎస్ కింద వికలాంగులకు వంద రోజులు ఉపాధి హామీ పనులు కల్పించడం జరుగుతుంది. వికలాంగులు చెయ్యగల సోమత గల పనులను ఊరికి దగ్గరలో వారి చేయగలిగిన పనులను కల్పిస్తూ సకలాంగుల కంటే వికలాంగులకు అదనపు కూలి చార్జీలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల శాంతి కుమార్ వికలాంగులకు తమ వంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుగా ఉంటానని తెలియజేయడం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ మరియు ఎంపీపీ లు ముంబా విభిన్న ప్రతివంతల దినోత్సవం గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా తమకు అవసరమైన ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం కోసం సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందుగా ఉంటామని తెలియజేశారు. మరియు పరికరాల



క్యాంపులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఐ ఈ ఆర్ టి టీచర్లు పాల్గొని దివ్యాంగుల కోసం ఎల్లప్పుడూ పనిచేయడం జరుగుతుందని అదేవిధంగా వికలాంగులకు విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ధోని బజారి, ఉపాధ్యక్షులు ఎం ఆనంద్, సెక్రటరీ ఎం యల్లేశ్వర , ఈసీ మెంబర్స్ , నాగరాజు,రాఘవేంద్ర, బాలరాజు,మద్దిలేటి,ఈరన్న, వీరేష్, పల్లె దొడ్డి రామకృష్ణ, దేవనకొండ రఫీ, పత్తికొండ శీనన్న, మల్లికార్జున మల్లికార్జున,స్వాములవారు, యుగంధర్, గ్రామాలగ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

## పత్తి పంటను క్వింటాలు 12 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



కేంద్ర ప్రభుత్వం పత్తిలో తేమ 12 శాతము నుండి 20 శాతానికి పెంచి సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలి
ఈనెల 10న ఆస్పరిలో జరిగే రోడ్ల దిగ్బంధనం కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాక..
దేవనకొండ లో జరిగిన సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పిలుపు

**దేవనకొండ డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిసెంబర్ 10న జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాల్లో జరుగు నిరసనలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవనకొండ సీపీఐ కార్యాలయం నందు సీపీఐ నాయకులు వై.శేఖర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ... జిల్లాలో అధిక వర్షాలు, తుఫానులు కారణంగా రైతులు పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని పేర్కొన్నారు.రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పత్తిలో తేమ 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే షరతులను తొలగించి, పత్తిలో 20 తేమ శాతం ఉన్నప్పటికీ,సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10 న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ గారు పాల్గొంటారని, కనుక ఆస్పరిలో జరుగు నిరసన కార్యక్రమంలో రైతు సోదరులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, సహాయ కార్యదర్శి సి.బజారి, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, పట్టణ సహాయ కార్యదర్శులు వి.రాజశేఖర్,కృష్ణ,మండల కార్యవర్గ సభ్యులు కిష్టన్న,పెద్ద రంగన్న,భూపేష్,భాస్కర్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్.రామాంజనేయులు, నల్ల చలమల శాఖ కార్యదర్శి ఎర్రి స్వామి కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర కుంకనూరు శాఖ కార్యదర్శి గోపాల్ సిపిఐ మండల నాయకులు లక్ష్మన్న దస్తగిరి రఫీ పాల్గొన్నారు.

# దేవీపట్నంలో తెలుగు తమ్ముళ్ల ఆవేదన

రాజకీయ అవగాహనలేని నాయకత్వంతో కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి

**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్రమైన అయోమయ, నిరాశా వాతావరణంలో జీవిస్తున్నారని, నియోజకవర్గ స్థాయి నుంచి మండల స్థాయి వరకు రాజకీయ అవగాహన, అనుభవం లేని నాయకత్వంతో పార్టీ తీవ్రంగా నష్టపోతోందని పలువురు సీనియర్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. దేవీపట్నం మండలం ఇందుకూరు పంచాయతీ పరిధిలోని లోతుపాలెం, చాపరాలపల్లి, కొత్త వీధి గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు సమావేశమై తమ గోడును వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎండనక వాననక, గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల వేధింపులు, తప్పుడు కేసులు ఎదుర్కొంటూ పార్టీ జెండా మోసిన తమకు నేడు గుర్తింపు లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసిన సీనియర్ కార్యకర్తలను పట్టించుకునే నాయకుడే లేదని, మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఒక్క కార్యకర్తతోనైనా సంప్రదింపులు జరపడం లేదని ఆరోపించారు. రాజకీయాలపై సరైన అవగాహన లేని పరిశీలకులను నియమించడం పార్టీ చేసిన అతిపెద్ద తప్పిదమని అభిప్రాయపడ్డారు. తప్పు చేసినవారికే పదవులు కష్టపడిన కార్యకర్తలకు అవమానం దేవీపట్నం మండల వ్యవస్థలో గతంలో తప్పులు చేసి జైలుకు వెళ్లినవారు, పార్టీ ఫ్లెక్సీలు చింపినవారు, ఓటు హక్కు లేని వారు నేడు రాజకీయాలను శాసిస్తున్న పరిస్థితి ఏర్పడిందని కార్యకర్తలు తీవ్ర మనస్థాపం చెందారు. ఎన్.టి. రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలకు నేడు కనీస గుర్తింపు కూడా లేదని వారు వాపోయారు. మండల వ్యవస్థలో తమకు నచ్చిన వారికి రెండేసి, మూడేసి పదవులు కట్టబెడుతూ, నిజంగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పక్కన పెడుతున్నారని విమర్శించారు. పార్టీకి కష్టపడే వారికి పదవులివ్వాలా? లేక డప్పు కొట్టి జెండా పట్టుకునేవారికా? అన్న ప్రశ్నను కార్యకర్తలు లేవనెత్తారు.

### "దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు పరిస్థితి"

నియోజకవర్గ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రస్తుతం "దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు" వ్యవహారం సాగుతోందని వారు తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఈ విధమైన పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు.

### పార్టీ తప్పులు చెబితే సస్పెన్షన్లా?

పార్టీలో జరుగుతున్న అక్రమాలు, వ్యవస్థా లోపాలను ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తామని కొందరు పెద్దలు హెచ్చరించడం ఎంతవరకు



సమంజసమని కార్యకర్తలు ప్రశ్నించారు. పార్టీకి నష్టం చేస్తున్న నాయకులను, వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న వారిని గుర్తించి తొలగించాల్సిందే తప్ప, పార్టీ జెండా మోసే నిజాయితీ గల కార్యకర్తలను శిక్షిస్తే అది చివరకు పార్టీకి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. నియోజకవర్గ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధిష్టానం వెంటనే సరైన ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకుని వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటే అయినా పార్టీకి మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రకటన చేసిన నాయకులు ఈ సందర్భంగా చవళం రామకృష్ణ దొర (ఎక్స్ ఉపసర్పంచ్, నీటి సంఘం అధ్యక్షులు), తురం వెంకటరమణ (పీసా సంఘం అధ్యక్షులు), అడ్డపల్లి సత్యనారాయణ, అడ్డపల్లి రామకృష్ణ (బూత్ కమిటీ అధ్యక్షులు), కుంజం సుజాత, సోదె శ్యామల, సోదె రత్నం, వానపల్లి సత్యనారాయణ, పరద రాజన్న దొర, సోదె సౌజన్య, తుర్రం భీమన్న దొర (బూత్ కమిటీ), కుంజం బాపన్న దొర (సీనియర్ కార్యకర్త), సోదె బాలు దొర (సీనియర్ నాయకుడు), తుర్రం నాగేశ్వరరావు (సీనియర్ నాయకుడు) తదితరులు ఈ అభిప్రాయాలను ఒక ప్రకటన రూపంలో వెల్లడించారు.



## రాచపల్లిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ డిసెంబర్ 3):** వ్యవసాయంలో అన్ని రకాల పంటలు పండించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని ఆత్మ పీడీ పాల్ అన్నారు.బుధవారం ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో మండలంలోని రాచపల్లి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మ పిడి పాల్,వ్యవసాయ అధికారిణి అమృత మాట్లాడుతూ సాగునీటి భద్రత,మార్కెట్లో డిమాండ్ ఆధారంగా పండించాల్సిన పంటలు,అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై మండల వ్యాప్తంగా రైతులకు వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామ స్థాయిలో జీవీఏ లెక్కించడం,ప్రకృతి ఆధారిత వ్యవసాయం,రసాయన ఎరువులు,పురుగుమందులు ఉపయోగించకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతులను ఉపయోగించి వ్యవసాయం చేయడం.ఈ పద్ధతిలో పంటలు,చెట్లు పశువులను సహజ జీవవైవిధ్యంతో అనుసంధానించి,పర్యావరణ వ్యవస్థకు మేలు చేసేలా వ్యవసాయం చేసేలా పంట దిగుబడి పెరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్యప్రభ,వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ లేని రుణాలపై ప్రజలకు అవగాహన

## అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రుణాలు అందించి వారి అభివృద్ధికి కృషి

## టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,డిఆర్డీఏ పిడి టి నారాయణ




**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇస్తున్న రుణాలను అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా వెలుగు సిబ్బంది కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.పట్టణంలోని స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో డిఆర్డీఏ వెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం వెలుగు సిబ్బందికి నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో డిఆర్డీఏ పిడి టి నారాయణతో కలిసి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద, బడుగు,బలహీన వర్గాల పొదుపు గ్రూపుల మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ లేని రుణాలపై అవగాహనా కల్పించాలని సూచించారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రుణాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.అనంతరం డిఆర్డీఏ పిడి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన ప్రతి సభ్యురాలకు రుణాలు అందించేందుకు కృషి చేయాలని చెప్పారు.గ్రూపులకు ఇచ్చిన శ్రీనిధి,ఉన్నతి,సీఐఎఫ్,బ్యాంక్ లింకేజీ రుణాల రికవరీ శాతం పెంచాలని అన్నారు.పని విషయంలో కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అటువంటి సిబ్బంది పని తీరు మార్చుకోవాలని చెప్పారు.మహిళలకు అవసరమైన రుణాలు మంజూరు చేయాలని సూచించారు.పేద కుటుంబాల అభివృద్దే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని కోరారు.ఈ సందర్భంగా మండలాల వారిగా సిబ్బంది పని తీరును సమీక్షించారు.ఈ కార్యక్రమంలో లైలివుడ్ డిపియం దర్శనం దానం,ఎంపిడివో బండారు శ్రీనివాసులు,ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,యర్రగొండపాలెం,పుల్లలచెరువు,త్రిపురాంతకం,దోర్నాల, ఎద్దారవీడు మండలాల ఏపీఎంలు శ్రీనివాసరావు,వెంకటయ్య, ఏడ్వార్డ్,కృపమ్మ,ఎల్సీ వెంకిరెడ్డి,శ్రీనిది మేనేజర్ వీరారెడ్డి,మండల టీడీపీ కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి,మాబు,ఐటి వింగ్ అధ్యక్షుడు కందుల మల్లికార్జున రెడ్డి,నాయకులు సేవ్యా నాయక్,చెవుల అంజయ్య,మంత్రు నాయక్,బివి సుబ్బారెడ్డి,వేగినాటి శ్రీనివాస్,నవజీవన్ ఫెలోషిప్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు మాకం జీవయ్య,ఐదు మండలాల వెలుగు శాఖ సీసీలు,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో లోథరన్ హైస్కూల్ ఉపాధ్యాయుల ఘన విజయం



**గోకవరం, డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గుంటూరులోని ప్రతిష్టాత్మక ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల మధ్య జరిగిన గట్టి పోటీలో రాజమండ్రి లోథరన్ హై స్కూల్కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు అసాధారణ ప్రతిభ కనబరచి పాఠశాలకు ఘనత తీసుకువచ్చారు. డి. శ్రీకాంత్ ద్వితీయ, తృతీయ స్థానాలతో సత్తా గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు డి. శ్రీకాంత్ తన శారీరక దారుఢ్యం, పట్టుదలతో రెండు విభాగాల్లో పతకాలు సాధించడం విశేషంగా నిలిచింది. 400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం (రజత పతకం లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం (కాంస్య పతకం) అద్భుత వేగంతో, మెరుగైన సాంకేతికతతో పోటీలో పాల్గొని ఆయన ఈ విజయాలను అందుకోవడం ఆటపాటలపై వారి అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. సువర్ణముహి షాట్‌పుట్‌లో స్వర్ణ పతకం మరో వ్యాయామ ఉపాధ్యాయిని సువర్ణముహి త్రో ఈవెంట్లలో అద్భుత ప్రదర్శన కనబరచి పాఠశాల ప్రతిష్టకు మరింత చిరునామా చాటారు. షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం (స్వర్ణ పతకం) డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం (రజత పతకం) బలమైన నెట్టింపు, సరిగ్గా సాధన చేసిన క్రీడా నైపుణ్యంతో ఆమె రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలవడం విశేష ప్రశంసలు అందుకుంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక ఈ ఇద్దరు ఉపాధ్యాయులు సాధించిన విజయాలతో, త్వరలో బీహార్లో జరగబోయే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించి, రాష్ట్రం తరఫున పోటీ చేసే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ వార్తతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో ఉత్సాహితులయ్యారు. పాఠశాల యాజమాన్యం అభినందనలు ఈ విజయాలపై పాఠశాల కరస్పాండెంట్ ఎం. ఐజియా ఇద్దరు ఉపాధ్యాయుల కఠిన శ్రమ, నిరంతర సాధనకు అభినందనలు తెలిపారు. హెడ్‌మిస్ట్రెస్ బి. హెచ్. జెమీమా మాట్లాడుతూ, విద్యార్థులతోపాటు ఉపాధ్యాయుల ప్రతిభ కూడా లోథరన్ హై స్కూల్ శ్రేష్ఠతను చాటుతుండడం గర్వకారణమని పేర్కొన్నారు. స్టాఫ్ సెక్రటరీ యం. జి. ప్రియదర్శిని మాట్లాడుతూ, పాఠశాల సిబ్బంది అంతా కలిసి వీరి విజయాలను హర్షాతిరేకాలతో స్వాగతించారని తెలిపారు. పాఠశాల నుంచి జాతీయస్థాయికి ఎదుగుతున్న ఈ ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు అక్కడ కూడా అదే స్థాయిలో సత్తా చాటుతూ మరిన్ని పతకాలు సాధిస్తారన్న నమ్మకాన్ని పాఠశాల వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

# సీతారామ స్వామివారి దేవస్థానం జీర్ణోదారణకు 80 లక్షల నిధులు మంజూరు



ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్

**శంఖవరం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన శంఖవరంలో సుమారు 150 ఏళ్ల క్రితం నిర్మితమైన శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం జీర్ణావస్థకు చేరుకుంది. ఈ నేపధ్యంలోనే ఆలయంలోని ధ్వజస్తంభం కూడా నేలకొరిగింది. దీనితో భక్తుల ఆదరణ కూడా తగ్గడంతో కేవలం ఆలయం ధూప, దీప నైవేద్యాలకు మాత్రమే పరిమితమయింది. ఆస్తులున్నా ఆదరణ కోల్పోయిన శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం పూర్వ వైభవం తీసుకురావాలన్న సంకల్పంతో ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ భక్తులు, గ్రామ ప్రజల అభిప్రాయాలను తీసుకుని ఆలయం పరిస్థితిలను, చరిత్రను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లారు. దీనితో స్పందించిన ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో ఆలయం పునఃనిర్మాణానికి దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధులు 80 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు పర్వత సురేష్ పేర్కొన్నారు. శంఖవరంలోని పర్వత సురేష్ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ప్రస్తుతం జీర్ణావస్థకు చేరుకోవడం, ధ్వజస్తంభం పడిపోవడం వంటి కారణాలవల్ల భక్తులు, ప్రజలు వాటిని అరిష్టంగా భావిస్తున్నారని అన్నారు. అందువల్ల ఆలయ అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజల సంపూర్ణ సహకారంతో, దైవ భక్తితో, ఐక్యమత్యంతో ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుడదామని పిలుపునిచ్చారు. ఆలయం అభివృద్ధికి త్వరలోనే భక్తులు, ప్రజలతో సమావేశం నిర్వహించి, కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. సిజిఎఫ్ నిధులుగా 53 లక్షల 33 వేల రూపాయలు వస్తాయని, ప్రజా విరాళంగా 26 లక్షల 67 వేల రూపాయలు అందించాలన్నారు. వీటి సేకరణకు అంతా సమిష్టిగా కృషి చేద్దామని, శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానానికి పూర్వ వైభవం తెద్దామని సురేష్ అన్నారు. నిధుల మంజూరుకు అవిశ్రాంతంగా కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు ఈ సందర్భంగా పర్వత సురేష్ తో పాటు కూటమి నేతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, టిడిపి నేతలు బొర్రా వాసు, వరప్రసాద్, బైరా శ్రీరామ్మూర్తి, అడపా వీరబాబు, జట్లా శ్రీను, దాసరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ సదస్సులు భవిష్యత్ పంటలకు కార్యాచరణ రూపకల్పన




మండల వ్యవసాయ అధికారి కె. విశ్వనాథ్







**రంపచోడవరంనియోజకవర్గం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఆరు రోజుల పాటు నిర్వహించిన "రైతన్నా మీకోసం" వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమాల చివరి దశగా ఆయా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో వ్యవసాయ గ్రామ సభలు, రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే మూడు పంటకాలాల కోసం స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కె. విశ్వనాథ్ తెలిపారు.

ఈ గ్రామ సభల్లో వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన ఐదు ప్రధాన సూత్రాలను రైతులకు వివరించారు. అవి ం

1. నీటి భద్రత,
2. డిమాండ్ ఆధారిత పంటల సాగు,
3. ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం,
4. ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు,
5. ప్రభుత్వ సహాయ మద్దతు.

ఈ అంశాల ఆధారంగా రైతులు లాభసాటిగా సాగు చేయడానికి దిశానిర్దేశం చేశారు. రైతులు సేంద్రియ సాగు వైపు అడుగులు వేయాలి %-% ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ఈ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీపీ శ్రీ పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ వైపు రైతులు ముందుకు రావాలని కోరారు. అధిక దిగుబడులే లక్ష్యంగా సాగు చేయాలి %-% జడ్పీటీసీ బేబీరత్నం జడ్పీటీసీ శ్రీమతి బేబీరత్నం మాట్లాడుతూ, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకుని, నాణ్యమైన పంటలతో అధిక దిగుబడులు సాధించాలని రైతాంగాన్ని కోరారు. రైతన్నా మీకోసం విజయానికి అందరికీ కృతజ్ఞతలు %-% సొసైటీ ఛైర్మన్ పాము అర్జున్ సొసైటీ ఛైర్మన్ శ్రీ పాము అర్జున్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మండల రైతాంగానికి ధన్యవాదాలు తెలిపారు. భూపతిపాలెం కాలువ కొనసాగితే ఏజెన్సీ రైతులకు మేలు %-% రాష్ట్ర రైతు ప్రతినిధి కనిగిరి రాంబాబు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి శ్రీ కనిగిరి రాంబాబు మాట్లాడుతూ, భూపతిపాలెం జలాశయ కాలువను కొనసాగిస్తే ఏజెన్సీ రైతులకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అలాగే రాష్ట్ర నాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం %-% మాజీ ఎంపీపీ టీ. ప్రభ మాజీ ఎంపీపీ శ్రీమతి టీ. ప్రభ మాట్లాడుతూ, రైతులందరికీ ప్రభుత్వ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముదురు జీడిమామిడి తోటల స్థానంలో కొత్త మొక్కలు %-% ఎంపీడీఓ లక్ష్మణరావు ఎంపీడీఓ శ్రీ లక్ష్మణరావు మాట్లాడుతూ, పాతబడిన ముదురు జీడిమామిడి తోటలను తొలగించి, వాటి స్థానంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కొత్త మొక్కలు నాటితే రైతులు ఆర్థికంగా మరింత బలపడతారని వివరించారు. విస్తృతంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రోజు జరిగిన సమావేశాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ, కూటమి నాయకులు వెంకన్నదొర, ఏపీసీఎన్ఎఫ్ ప్రతినిధి గంగరాజు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డి.గోపికి రూ.19వేల సాయం అందించిన చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యుల చేయూత



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని కేశినేని పల్లె గ్రామానికి చెందిన డి.గోపి చైతన్య హైస్కూల్ లొ సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తన ఇద్దరి పిల్లలతో జీవితం సాగిస్తున్నారు. ఇతను కుమారుడైన విలియం కేరి నాలుగు సంవత్సరాలు వచ్చినప్పటికీ నడవలేని స్థితిలో ఉన్నందున తిరుపతిలోని వైద్యశాలలో చూపించగా ఆ బాబుకు ఆపరేషన్ అవసరము కాగా ఆపరేషన్ చేయించారు.గోపికి తనకొచ్చే జీతం తప్ప వేరే ఎటువంటి ఆధారం లేదు. కనుక బాబుకు అయ్యే వైద్య ఖర్చుల కొరకు ఇబ్బంది పడుచున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు స్పందించి అందరు కలసి రు.10,000/-లు, డి. గోపి గారికి బాబు వైద్యఖర్చుల నిమిత్తం అందించారు. యర్రగొండపాలెం లోని చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు కూడా బాబు ఆరోగ్య స్థితికి స్పందించి వైద్యఖర్చుల క్రింద రు.9,000/- బాబు తండ్రి గోపికి అందించారు. గోపి పాఠశాల సిబ్బందికి మరియు చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులకు కృత్షతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మండల విద్యాశాఖ అధికారి పి. ఆంజనేయులు,టీ.వీరాచారి, విట్టా కోటేశ్వర్లు , బాబుల్ నాయక్ , మల్లిపెద్ది రవీంద్రబాబు , అన్నంరాజు మురళీకృష్ణ , షేక్ మహబూబ్ బాష , షేక్ ఇమ్రాన్ , పాఠశాల సిబ్బంది కె. విజయరాజు , పి. అనిల్, వి .వెంకటేశ్వర్లు నాయక్ , జ్యోతి ప్రసాదరావు, బాబు తండ్రి డి. గోపి పాల్గొన్నారు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలావీరభద్రస్వామివారికివిశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం,బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడంజరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## నూతన సాధ్య షూ మార్ట్ ని ప్రారంభించిన తాటిపర్తి



**యర్రగొండపాలెం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో గురిజేపల్లి సర్పంచ్ ఫిలిప్ నూతన సాధ్య షూ మార్ట్ ని బుధవారం యర్రగొండపాలెం శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయ్ భాస్కర్,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మూర్తిరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ముసలారెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి, నాయకులు కందూరి కాశీ విశ్వనాథ్, జెబిల్, ఓబుల్ రెడ్డి, పబ్బిశెట్టి శ్రీను, సూరె రమేష్, సింగా ప్రసాద్, కందూరి గురు , ఒంగోలు సుబ్బారెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,పల్లె సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల సొమ్ముతో పరారైన వేటనరీ అసిస్టెంట్ పై గ్రామాల్లో విచారణ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం ఎం. మాకవరం సచివాలయం పరిధిలో చింతలపూడి గ్రామ పరిసర గ్రామాలకు పింఛన్ల పంపిణీ చేయాల్సిన నగదు ను పంపిణీ చేయకుండా వేటనరీ అసిస్టెంట్ రూ.2.88లక్షలతో పరారైన సంఘటన పై ఎంపీడీవో జీవిడి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు లు ఆయా సచివాలయ కార్యదర్శి తో పాటు సిబ్బంది పై విచారణ చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఆయా గ్రామాల ప్రజలతో స్వయంగా లబ్ధిదారులతో అందరి సమక్షంలో విచారణ నిర్వహించారు. నెల నెల ఒకటో తేదీ రోజునే ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా బుధవారం మేమంతా గ్రామాల్లో పింఛన్ల సొమ్ము కోసం ఎదురు చూస్తూ ఉన్నట్టు విచారణ చేపట్టిన ఎంపీడీవో, డిప్యూటి ఎంపీడీవో లకు వారంతా తెలిపారు. మధ్యాహ్నం, సాయంత్రం వరకు వేచి చూసినా తమకు నగదు పంపిణీ చేసే వేటనరీ అసిస్టెంట్ రాకపోవటం తో పాటు ఎన్ని ఫోన్లు చేసినా స్పందన లేకపోవటంతో అనుమానం వచ్చిన తామంతా ఎంపీడీవో, పోలీసు అధికార్లు కు పిర్యాదు చేసినట్టు తెలిపారు. వారు తెలిపిన వివరాల పై ఎంపీడీవో స్పందిస్తూ జిల్లా అధికార్ల దృష్టికి తెలిపామని లెట్ అయినా మీ పింఛన్ల పంపిణీ చేస్తామని వారికి తెలిపినట్టు ఎంపీడీవో ప్రసాద్ ఈ విచారణ అనంతరం ప్రకటించారు.

## శ్రీశైలం టోల్గేట్ వద్ద తనిఖీల్లో భాగంగా లిక్కర్ బాటిల్స్ స్వాధీనం వ్యక్తి అరెస్ట్




**శ్రీశైలం డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు,ఆత్మకూరు డి.ఎస్.పి ఆదేశాల,.మేరకు శ్రీశైలం దేవస్థానంటోల్ గేటువద్ద శ్రీశైలం 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ %+%.ప్రసాదరావు మరియు వారి సిబ్బంది రఘునాధుడు, బాలకృష్ణ, వెంకట నారాయణ, నాను నాయక్, అమరనాథ్రెడ్డి వాహనాలను తనిఖీ లలో భాగంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి షేక్ మస్తాన్ వలి,,టోల్‌గేట్ పక్కన, శ్రీశైలం గ్రామం మరియు మండలం మరియు నంద్యాల జిల్లా చెందిన వ్యక్తీ వద్ద నుండి 20, లిక్కర్ బాటిల్స్ స్వాదీన పరచుకొని, కేసు నమోదు చేసి, సదరు వ్యక్తీని అరెస్ట్ చేసి న వ్యక్తిపై గతంలో నిందితుడి పై గతంలో కూడా శ్రీశైలం 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు రెండు మద్యం కేసులు మరియు ఒక దొంగతనము కేసు మొత్తం మూడు కేసులు ఉన్నందున ఈ వ్యక్తినిరిమాండు నిమిత్తం ఆత్మకూరు కోర్ట్ కు పంపడం జరిగిందని శ్రీశైలం సిఐ,జి ప్రసాదరావు తెలిపారు

## " మర్రిపాలెంలో నూతన "వారపు సంత" ప్రారంభం.

### సర్పంచ్ వెంకటలక్ష్మి చేతుల మీదుగా వారపు సంత ప్రారంభం .

**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 03 (అఖండ భూమి న్యూస్):** సుధీర్ఘ కాలంగా పది గ్రామాల గిరిజన ప్రజలు ఎదురు చూస్తున్న " మర్రిపాలెం" లో " వారపు సంత"ఎట్టకేలకు ప్రారంభం అయ్యింది.ఈ మేరకు మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గర్రంగి రాజేశ్వరి, వార్డు సభ్యులు అరిమెల లక్ష్మీ, తదితరుల తో బుధవారం మర్రిపాలెం ప్రధాన రహదారి పక్కనే ఈ నూతన వారపు సంత ను సర్పంచ్ వెంకటాలక్ష్మీ ప్రారంభోత్సవం చేశారు. మూలపేట, దౌనూరు శివారు గ్రామాలతో పాటు మల్లవరం, చిన గదబపాలెం, పేదగదబపాలెం, మర్రిపాలెం, చిట్టింపాడు, బచ్చింత, పెద్ద గెడ్డ తదితర గ్రామాల ప్రజలకు ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన వారపు సంత ఏంతో ఉపయోగ పడుతుందనీ సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి అన్నారు.ఈ రోజు చిన్న గా ప్రారంభమైన ఏ వారావు సంత భవిష్యత్ లో నోటెట్ మార్కెట్ గా అభివృద్ధి చెంది ఈ మర్రిపాలెం ప్రజలకు వ్యాపారులు గా జీవనోపాధి కలుగుతుందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రవీంద్ర, వి ఆర్ ఓ పార్వతీ,పిసా కమిటీ ఉఫాధ్యక్షులు సతీష్, కూటమి నాయకులు చలపతి, కిముడు శ్రీరాములు, దారలమ్మ, మాజీ ఎంపీటీసీ బిత్తర కళ్యాణం పాల్గొని వారంతా అభినందనలు వ్యక్తం చేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559